ఆంధ్రపత్రిక దినపత్రిక
చందా రేట్లు
దినపత్రిక — 0—18 పైసలు
(ఆదివారంనాడు వెలువడు పత్రికతోడా 18 పైసలే)

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరమునకు —	రు. 62—80	70—00
ఆరు మాసములకు—	రు. 31—40	35—00
మూడునెలలకు—	రు. 16—20	18—00
1 మాసమునకు —	రు. 5—40	—

ఉదయం
విజయవాడ
మంగళవారం
18—6—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 77
పుటలు : 4
వెల : 18 పైసలు

304483

సెయింట్ ఆంబ్రోస్ హైస్కూలు
ఖిడదవోలు.
ప్రారంభము 15-6-1974. పాస్ నెం. 154
1. యస్. యస్. సి. అక్టోబరు పరీక్షకు
2. మెట్రిక్ 3. ప్రీ మెట్రిక్
తరగతులకు శిక్షణ ఇవ్వబడును. లేబరేటరీ, హాస్టల్ వసతి కలదు. వివరములకు కరస్పాండెంట్ వారితో సంప్రదించవలెను. కరస్పాండెంట్,
REV. Fr KAIMLETT. B.A.B.Ed

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి దాకా విమానాశ్రయంలో తన మంత్రివర్గ సహచరులకు పరిచయం చేస్తున్న బంగ్లా ప్రధాని షేక్‌ముజిబుర్ రహ్మాన్.

పసిఫిక్ ప్రాంతంలో ఫ్రాన్స్ అణ్వస్త్ర పరీక్ష : ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల తీవ్ర నిరసన

కాన్‌బెర్రా, జూన్ 17 : పసిఫిక్ ప్రాంతంలోని మురురోవా అటోల్‌వద్ద ఫ్రాన్స్ అణుబాంబును ప్రయోగించినట్టు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లు నేడు ప్రకటిస్తూ, ఇందుకు తమ తీవ్ర నిరసన తెలియజేశారు.

ఇది దక్షిణ పసిఫిక్‌లో ఫ్రాన్స్ జరిపిన తొమ్మిదవ అణుపరీక్షఅని, ఇందుకు ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతున్నదని ఆస్ట్రేలియా ప్రధానమంత్రి గాన్ విట్లామ్ పేర్కొన్నారు.

అంతర్జాతీయ న్యాయశాస్త్రం కింద దక్షిణ పసిఫిక్‌లో పొరుగునగల తమ దేశాల హక్కులు అతిక్రమిస్తూ ఫ్రాన్స్ ఈ అణ్వస్త్ర పరీక్ష జరపడంపట్ల పొరుగు నిరసన తెలియజేసినట్లు న్యూజిలాండ్ ప్రధానమంత్రి నార్మన్ కిర్క్ చెప్పారు.

ఈ అణ్వస్త్ర పరీక్షను తమకేమీ సమాచారం అందలేదని పెంచి రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

అయితే తమ గూఢచారి వర్గాలవారు ఎంతమాత్రం పొరపాటు పడలేదని, ఒకటికి రెండుసార్లు పరిశీలన జరపడం జరిగిందని ఆస్ట్రేలియా సీనియర్ ప్రభుత్వాధికారులు చెప్పారు.

ఈ అణుధూళి ఆస్ట్రేలియా భూభాగంపై పడవచ్చునని ఆస్ట్రేలియా ప్రధాని విట్లామ్ అన్నారు.

విశాఖలో కాంగ్రెస్ విజయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 17 : విశాఖపట్టణం స్థానిక సంస్థల నియోజక వర్గం నుండి శాసనమండలికి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ పి. ఎల్. ఎన్. రాజు, శ్రీ ఆర్. అప్పారావుతుడు విజయంపొందారు.

పోటీ ఈ విధంగా వచ్చాయి: శ్రీ పి. ఎల్. ఎన్. రాజు—640, శ్రీ అప్పారావుడు 515, శ్రీయు సూర్యారావు 8, శ్రీ బి. సూర్యనారాయణ 38 ,శ్రీ బి. లక్ష్మణరావు 32

—:o:—

న్యూఢిల్లీ, జూన్ 17 : యు. పి. సహకార సమాఖ్యవారు గోధుమలు కొనుగోలు చేయడానికి మరి మూడుకోట్ల రూపాయలు విడుదల చేయడానికి కేంద్ర ఆహార సంస్థవారు అంగీకరించారు.

చిటగాంగ్ కొండలలో రాష్ట్రపతి

కాప్తాయ్ (చిటగాంగ్ కొండలు),జూన్17: రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు చిటగాంగ్ జిల్లాలోని కొండల ప్రాంతంలోనికి హెలికాప్టర్‌లో వెళ్లారు. ఈ ప్రాంతంలో ప్రకృతి రమణీయంగా ఉంటుంది. ఈయన ఇక్కడ ఈ రాత్రికూడా గడుపుతారు.

శ్రీ గిరితోపాటు శ్రీమతి గిరి, రాష్ట్రపతి వెంట వచ్చిన కేంద్రమంత్రి శ్రీ సురేంద్ర పాల్ సింగ్, బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డాక్టర్ కమాల్‌హుస్సేన్ వెళ్లారు. ఈ హెలికాప్టర్ దాకానుంచి 70 నిమిషాలలో కాప్తాయ్ చేరింది. చిటగాంగ్‌కు కాప్తాయ్ 80 కిలోమీటర్ల దూరంలోఉంది. ఇక్కడ మానవ నిర్మిత సరస్సుఉంది. ఇది చాలాపెద్దది.

రాష్ట్రపతికి స్థానిక వాసులు హృదయపూర్వక స్వాగతం ఇచ్చారు. బంగ్లాదేశ్ వాణిజ్య, విదేశవ్యాపార శాఖామంత్రి శ్రీ ముస్తఫిఅహ్మద్ స్వాగతంచెప్పారు.

—:o:—

కేరళ ముస్లింలీగు వివాద పరిష్కారం

కోజికోడ్, జూన్ 17 : కేరళ రాష్ట్ర ముస్లింలీగులో, చిరకాలంగా వున్న తగాదాలు, చీలిక తప్పదన్న వాతావరణాన్ని సృష్టించిన అభిప్రాయ భేదాలు ఇప్పుడు పరిష్కారమై పోయాయి.

శ్రీ ఇబ్రహీం సులేమాన్ సెయిత్, ఎం.పి. అఖిలభారత ముస్లింలీగు అధ్యక్షుని నాయకత్వాన ఏడుగురు సభ్యులతో కూడిన మధ్యవర్తుల బృందం ఆధ్వర్యాన నాలుగురోజుల సమాలోచనం అనంతరం నేటి తెల్లవారుజామున జరిగిన ఉభయవర్గాల సంయుక్త సమావేశంలో ఈ సమాధానం కుదిరింది. ఈ మధ్యంలో ఉభయవర్గాల సభ్యులు, అనుచరులు పెక్కుమంది అతిథిభవనంవద్ద చేరిపెద్దగా హర్షధ్వానాలుచేశారు. సంతోషంతో నినాదాలు చేశారు. ఒకరినొకరు కౌగిలించుకున్నారు. కరచాలనాలు చేసుకున్నారు.

భుట్టో విమర్శలు, వ్యాఖ్యలపై పాక్‌కు భారత్ నిరసన

న్యూఢిల్లీ, జూన్ 17 : పాకిస్తాన్ ప్రధాని భుట్టో యిటీవల పాక్ జాతీయ శాసనసభలో చేసిన వ్యాఖ్యలకు భారత్ అభ్యంతరం తెలుపుతూ, అవి సిమ్లా ఒప్పందానికి వ్యతిరేకమైనవే గాక, భారత్ ఆంతరంగిక వ్యవహారాల్లో వచ్చిగా జోక్యం చేసుకున్నట్టు కూడా ఉన్నవని తెలిపినట్లు తెలుస్తున్నది.

శ్రీ భుట్టో చేసిన వ్యాఖ్యలలో కొన్నింటికి అభ్యంతరం తెలుపుతూ, సిమ్లా ఒప్పందాన్ననుసరించి ఉభయదేశాల మధ్య సంఘర్షణాత్మక వాతావరణాన్ని అంతమొందించి, ఉపఖండంలో మామూలు స్థితి పునరుద్ధరించి శాశ్వత శాంతిని నెలకొల్పగల మార్గాన్ని అనుసరించాలన్న తన వాంఛను భారత్ పునరుద్ఘాటించినట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్ రక్షణ, విదేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ అజీజ్ అహ్మద్‌కు వ్రాసిన లేఖలో విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఈ విషయాలు తెలిపారు.

భారతీయులలో అనేక మంది తిండిలేక మాడుతూ వీధినపడితే, వారిని చంపడానికి భారత ప్రభుత్వం బుల్లెట్‌లు ఉపయోగిస్తున్నదని జూన్ 7వ తేదీన జాతీయ శాసనసభలో శ్రీ భుట్టో అన్నట్లు పాకిస్తాన్ రేడియో తెలిపిన్నది.

సిమ్లా ఒప్పందంపై సంతకం చేసినవారు ఒండొరుల అంతరంగిక వ్యవహారాల్లోజోక్యం చేసికొనరాదని సిమ్లా ఒప్పందం ఖచ్చితంగా పేర్కొని ఉన్నదని, భారత్ దానిని తుచ తప్పకుండా అనుసరిస్తూండగా, పాకిస్తాన్‌రేడియో, కొందరు పాక్ నాయకులు భారత్ ఆంతరంగిక వ్యవహారాలపై అప్పుడప్పుడు వ్యాఖ్యానించడం బరుగుతూ ఉన్నదని, శ్రీ భుట్టో దానిని అనుసరించడం దురదృష్టకరమని శ్రీసింగ్ అన్నారు.

భారత్ జరిపిన అణుపాటవ పరీక్ష విషయంలో పాకిస్తాన్‌కు హామీ యిస్తూ,ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పరీక్ష జరిగిన కొద్ది రోజులకే శ్రీ భుట్టోకు వ్రాసిన లేఖనుగురించి శ్రీ సింగ్ ప్రస్తావించారు.

అయినప్పటికీ, భారత్ ఎంతో ఖర్చుపెట్టి, ఎంతో త్యాగంచేసి, ఎంతో ప్రమాదానికూడా వెనుదీయకుండా పాకిస్తాన్‌ను బెదిరించడానికి భారత్ అణ్వాయుధాలను సంపాదిస్తున్నదని శ్రీ భుట్టో జాతీయ శాసనసభలో చేసిన ప్రసంగంలో పేర్కొన్నారని, భారత్ "పట్టరిడువని శత్రుత్వంతో పాకిస్తాన్‌ను వ్యతిరేకిస్తున్నద"ని కూడా ఆయన అన్నారని శ్రీసింగ్ అన్నారు.

ప్రభుత్వ అధినేత యిలాంటి పద్ధతి అనుసరిస్తున్నప్పుడు, యితర నాయకులు, అధికారులు భారత్‌కు వ్యతిరేకంగా శత్రుత్వంతో ప్రచారం సాగించడానికి ప్రేరణ కలుగుతుందని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

ఒండొరుల ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకొనక పోవడం అన్నది ఆరోగ్యకరమైన ఆచారమని, అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించే నిమిత్తం భారత్ అణుపాటవ పరీక్ష జరిపినంత మాత్రాన ఉభయదేశాల మధ్య మామూలు సంబంధాలు నెలకొల్పే ఆరోగ్యకరదోరణిని వదలివేయ నక్కర్లేదని భారత్ విశ్వసిస్తున్నదని శ్రీ స్వరణ్‌సింగ్ పునరుద్ఘాటించినట్లు తెలుస్తున్నది.

భారత్ అణుశక్తి కార్యక్రమం శాంతియుత స్వభావం పట్ల పాకిస్తాన్‌కు ఉండగల నిజమైన ఆపోహలను తొలగించడానికి భారత్ శాయశక్తులా కృషి చేసిందని, యింకా చేయదానికి సిద్ధంగా ఉన్నదని శ్రీ స్వరణ్‌సింగ్ శ్రీ అజీజ్ అహ్మద్‌కు తెలిపినట్లు తెలుస్తున్నది.

ఈ పరిస్థితిల్లో సంఘర్షణాత్మక వాతావరణం ఏర్పరించి, మామూలు పరిస్థితి పునరుద్ధరణకు, ఉపఖండంలో శాశ్వత శాంతి స్థాపనకు భారత్, పాకిస్తాన్ సమిష్టిగా చర్యలను కొనసాగించాలని శ్రీ సింగ్ కోరారు.



"సబ్బు ముఖానికి తప్ప వాడొద్దంటున్నారు, వాడితే ఏవన్నా అవుతుందా ?"

"ఆ...అవుతుంది డబ్బు ఖర్చు !"

శాసనమండలి ఎన్నికల్లో 10 స్థానాలకు 21 మంది అభ్యర్థి పత్రాలు దాఖలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17 : ఆంధ్రప్రదేశ్ శాసన సభ నియోజకవర్గంనుండి శాసన మండలికి జరిగే ద్వైవార్షిక ఎన్నికల్లో 10 స్థానాలకు పోటీ చేయడానికి 21 మంది అభ్యర్థులు ఇవాళ రిటర్నింగ్ ఆఫీసర్, శాసనసభా కార్యదర్శి శ్రీ ఎ. శంకరరెడ్డివద్ద అభ్యర్థిపత్రాలుదాఖలు చేశారు.

కాంగ్రెస్ పార్టీ పక్షాన అధికారికంగా పోటీచేస్తున్న 8 మంది అభ్యర్థులలో మధ్యతరహా నీటి పారుదల శాఖామంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ వున్నారు.

ఇండిపెండెంట్లుగా అభ్యర్థి పత్రాలుదాఖలు చేసిన వారిలో మాజీ మంత్రులు శ్రీ కొండా నారపరెడ్డి, శ్రీ అక్కిరాజు వాసుదేవరావు వున్నారు. కాంగ్రెస్ 8 స్థానాలకు పోటీ చేస్తున్నది. 9వ స్థానానికి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ కె.సుబ్బారావును బలపరుస్తోంది.

10 స్థానాలకు అభ్యర్థి పత్రాలు దాఖలు చేసిన వారి పేర్లు : సర్వశ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు, మీర్ అక్బర్ అలీ నసిరి, నివర్తి వెంకట సుబ్బయ్య, వై. ఆదినారాయణరెడ్డి, కమ్మిశెట్టి అప్పారావు, బి. రామదేవ్, శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి వీరంతా కాంగ్రెస్ శ్రీ కొండూరు సుబ్బారావు కమ్యూనిస్ట్ శ్రీమతి ఇ. జానకీదేవి ఇండి సర్వశ్రీ ఎం. కేశవరెడ్డి, ఆర్. నారపరెడ్డి, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, బి. కృష్ణమోహన్, ఎ. వాసుదేవరావు, ఆర్. ఎం. రత్నం, కంటేటి సూర్యనారాయణరాజు, ముజటహాది, కె. రోశయ్య, పద్మనాభంమెంటు, కోట్ల వెంకటశేషయ్య అంతా ఇండిపెండెంట్లు అభ్యర్థి పత్రాలు దాఖలు చేసిన వారిలో ప్రస్తుతం పదవీ విరమణ చేస్తున్న కాంగ్రెస్ సభ్యులు శ్రీ కె. రోశయ్య, శ్రీ బి. కృష్ణ మోహన్ వున్నారు.

—:o:—

మద్రాసు, జూన్ 17 : మధురైకి వెడుతున్న రెండు టాంకర్లనుంచి నూనెతీసి కిరసనాయిలుతో దానిని భర్తీచేసి, ఆ మామోసు అమ్మజూపిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.

ద్రవ్యోల్బణ నిరోధ చర్యలపై త్వరలోనిర్ణయం:చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 17 : ద్రవ్యోల్బణ నిరోధానికి తీసుకొనవలసిన కొన్ని చర్యలను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, వీటిపై త్వరలోనే నిర్ణయాలు తీసుకోబడగలవనీ కేంద్రపర్యాటక మంత్రి శ్రీ చవాన్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

ఈ ఏడాది ప్రభుత్వ ఖర్చులో కొంత కోత ఉండగలదని ఆయన సూచిస్తూ, అయితే ఈ కోత ముఖ్యంగా ప్రణాళికేతర ఖర్చులో ఉండగలదన్నారు.

ధరల పెరుగుదలవల్ల అత్యవసర రంగాల అభివృద్ధి కుంటుపడకుండా ఉండేందుకుగాను వనరులను ఇంకా పెంచే అవకాశాలను పరిశీలించవలసి వున్నదని శ్రీ చవాన్ చెప్పారు.

1974 ఏప్రిల్ 1 నుంచి కేంద్ర ఉద్యోగుల కరువు భత్యం సవరణను గురించిప్రస్తావించగా, ఈ విషయంలో ఇంకా ఏమినిర్ణయం జరుగలేదన్నారు.

74—75 లో భారత్‌కు 140 కోట్ల డాలర్లు ఋణం యివ్వడానికి ఋణదాతల బృందం సమావేశంలో కుదిరిన అంగీకారం పట్ల శ్రీ చవాన్ సంతృప్తిని వ్యక్తంచేశారు.

ప్రస్తుతం నిల్వల పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదనీ, కాని మొత్తం సంవత్సరానికి చెల్లింపుల, రాబడి విషయంలో ఖచ్చితంగా చెప్పలేమనీ శ్రీ చవాన్ అన్నారు. ఎంత మేరకు ఆహారధాన్యాల దిగుమతి చేసికుంటారనే విషయం పై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు.

వనరుల సమీకరణలో రాష్ట్రాలకన్నిని ప్రత్యేకంగా, గతంలో చేయవలసినంతమేరకు వనరులను రాష్ట్రాలు పెంచలేదనీ, అందువల్ల వనరులను పెంచాలని రాష్ట్రాలను కోరామనీ జవాబు చెప్పారు. అంగీకరించిన మేరకు రాష్ట్రాలు వనరులను అధికంగా సేకరించలేదన్నారు. ఈ విషయంపై రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో త్వరలోనే శ్రీ చవాన్ చర్చలు జరుపుతారు.

కర్నూలులో ధరలు

కర్నూలు, జూన్ 17 : కర్నూలులో నిత్యావసరవస్తువులు విపరీతంగా పెరిగాయి. నిత్యావసర వస్తువులను కంట్రోలు ధరలకు విక్రయించేయాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. పప్పుదినుసులు ధరలు కిలోకు రు. 2.20కు పప్పులు ధరలు 1.50 నుండి 2.85 కి పెరిగాయి. (స్వ.వి.)

కామన్స్ సభలో బాంబు

లండన్, జూన్ 17 : చరిత్రాత్మకమైన బ్రిటిష్ పార్లమెంట్ భవనాలలో నేడు బాంబు ప్రేలి కనీసం అయిదుగురు గాయపడడం, 900 సంవత్సరాల క్రిందట నిర్మించబడిన వెస్ట్‌మినిస్టర్ హాలులో అగ్నిప్రమాదం సంభవించడం జరిగింది.

ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీ (ఐ. ఆర్. ఎ) ఈ బాంబు ప్రేలుడుకు కారణమై ఉండవచ్చునని భావించబడుతున్నది. గాయపడిన వారిలో ఒక స్త్రీ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఐరిష్ యాసతో మాట్లాడే ఒక వ్యక్తి ఒక స్థానిక బ్రిటిష్ వార్తాసంస్థకు సాంకేతిక భాషలో ఫోన్‌ద్వారా హెచ్చరిక పంపడం జరిగింది. లండన్‌లోను, ఇంగ్లాండ్‌లోని యితర నగరాలలోను యిదివరలో 63 సార్లు బాంబులను పెట్టినప్పుడు కూడా యిదే పద్ధతిఅనుసరించబడింది.

హెచ్చరిక చేయబడిన ఆరు నిమిషాలకు బాంబు ప్రేలింది.

కామన్స్ సభ వంటశాలలో ఈ ప్రేలుడు సంభవించింది.

కామన్స్ సభ, వెస్ట్‌మినిస్టర్ హాలప్రార్థనా మందిరమైన సెయింట్‌జార్జి చాపెల్ సమీపాన ఈ వంటశాల ఉన్నది. ప్రేలుడు జరిగినప్పుడు అది పనివారితో నిండి ఉన్నది. వెస్ట్‌మినిస్టర్‌హాలు నిర్మాణం 1099లో పూర్తి అయింది. కీర్తిశేషులు చర్చిల్ భౌతికంపరేతు యిక్కడే జరిగాయి.

వెస్ట్‌మినిస్టర్ హాలులో మంటలు 90 నిముషాల్లో ఆరిపోయినవని అగ్ని మాపకసిబ్బంది సిబ్బంది తెలిపారు. అయితే హాలులోపాగడట్టంగా అలుముకు పోవడంవల్ల అక్కడ జరుగుతున్న డెమిటో చూడడంగాని, సమస్యను పరిష్కరించేయటంగాని కష్టమైపోయింది. హాలు "బాగా దెబ్బలుతిన్నద"ని ఒక పోలీసు కమాండర్ చెప్పారు.

అత్యంత ప్రసిద్ధమైన లండన్‌లోని బిగ్‌బెన్‌చుట్టూ నల్లటి పొగ దట్టంగా అలుముకు పోయింది. వెస్ట్‌మినిస్టర్ హాలు బయట, వెలుపల వందమంగికి పైగా అగ్ని మాపక సిబ్బంది మంటలతో పోరాడారు. "కామన్స్ సభలో ఆరు నిమిషాల్లో బాంబు ప్రేలబోతున్నద"ని వ్యక్తి నెమ్మదిగా దృఢంగా చెప్పాడని ఎసోసియేషన్ తెలిపింది.

పార్లమెంట్ స్క్వేర్‌కు దూరంగా ఉండవలసిందని రేడియో ద్వారా ప్రజలను కోరడం జరిగింది.

కాలిబాట మీద బ్రతికే వికలాంగుని పోటీ

పూనా, జూన్ 17 : ఇక్కడ పురపాలక ఎన్నికల్లో కాలిబాట మీద బతికే వికలాంగుడు కూడా 387 మంది అభ్యర్థులలో ఒక పోటీదారుగా ఉన్నాడు.

అతని వయస్సు 55, పేరు శ్రీ వామన మహదేవ్ పరంజపి. ఇండిపెండెంట్‌గా పోటీ చేయదలచాడు. చిన్ననాడే ఇతనికి పోలియో వ్యాధివల్ల ఒకకాలు—చెయ్యి పడిపోయింది. ఇతను ఆర్. ఎస్. ఎస్.కు గట్టి అనుయాయి. అగరవత్తులు—పంచాంగాలు అమ్ముకుంటూ, కాలిబాట మీద జీవిస్తూ ఉంటాడు. "నాబిడ్డలు నా శ్రేయోభిలాషుల హృదయాలలో ఉంది" అని ఇతను పి. టి. ఐ. విలేఖరితో చెప్పాడు.

ఎన్నికలలో పోటీకి అవసరమైన డిపాజిట్ మొత్తాన్ని ఆయన సానుభూతిపరులు కొందరు పోగుచేశారు. ఆరుగురు మధ్య పోటీదారుగా ఉన్న ఈ అభ్యర్థిని సదాశివపేట ప్రాంతంలోని 23వ వార్డ్ మండలివారు బలపరుస్తున్నారు.

—:o:—

మద్రాసు శివార్లలో హరిజన-సవర్ణ ఘర్షణ

మద్రాసు, జూన్ 17 : మద్రాసునగరం శివార్లలోని వెలచెర్రి అనేచోట సవర్ణ హిందువులకు—హరిజనులకు మధ్య జరిగిన సంఘర్షణలో 15 మందికి స్వల్పంగా గాయాలు తగిలాయి.

హరిజనుని బలపరుస్తున్న ఒకరి ఇంటికి నిప్పుపెట్టడం, అతని మోటారుసైకిల్ ధ్వంసం కావడం జరిగిందని పోలీసులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలోని రెండు తెగల మధ్య వున్న పాతతగాదా ఈ సంఘర్షణకు కారణమని పోలీసులు అంటున్నారు. ఈ ప్రాంతంలో గట్టి పోలీసు బందోబస్తుచేశారు. పరిస్థితి ప్రశాంతంగా వుంది.

రాష్ట్రపతి పదవికి అభ్యర్థిత్వంపై శ్రీ ఫక్రుద్దీన్ వ్యాఖ్య

మద్రాసు, జూన్ 17 "నన్ను ప్రశ్నించకండి. ఏ నిర్ణయం జరగలేదు"అని రాష్ట్రపతి పదవికి మీరు అభ్యర్థి కాగలరన్న వదంతిని గురించి విమర్శకులు విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ నేడిక్కడ అన్నారు.

—:o:—

హర్డియా నూనె శుద్ధి కర్మాగారానికి ముడిచమురు

న్యూఢిల్లీ, జూన్ 17 : హర్డియా నూనె శుద్ధి కర్మాగారానికి తేలిక సరఫరులపై క్రూడ్ నూనె సరఫరా చేయటానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఒక దీర్ఘకాలిక ఒప్పందం దాన్ని కుదుర్చుకోవాలని భారత్ చేసిన ప్రతిపాదనను ఆ దేశం అంగీకరించింది.

కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ బరువా నేడు భారత్‌లో పర్యటిస్తున్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఉపాధ్యక్షుడు షేక్ రషీద్ బిన్ సయీద్ అల్‌ముక్తుమ్‌ను కలుసుకుని హర్డియాకు కొంతమంది అధికారులను పంపవలసిందిగా కోరారు.

తెలంగాణా ప్రాంతం పట్ల రాష్ట్రప్రభుత్వం అశ్రద్ధ : తెలంగాణా యువజన సమితి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 17 : ప్రస్తుత ప్రభుత్వానికి తెలంగాణా ప్రాంతం అభివృద్ధి పట్ల చిత్తశుద్ధిలేని కారణంగా తెలంగాణా ప్రాంతానికి ఇంకా అన్యాయాలు జరగగలవని తెలంగాణా యువజన సమితి కార్యవర్గం గట్టిగా అభిప్రాయపడింది.

ఆరుసూత్రాల పథకంలో పేర్కొన్నట్లు, కేంద్ర విశ్వవిద్యాలయాన్ని వచ్చే విద్యాసంవత్సరం నుండి ప్రారంభించేటట్లు చేయలేక పోయినందుకు "స్థానిక" అనే పదాన్ని నిర్వచించలేకపోయినందుకు, వెనుకబడిన ప్రాంతాలకు కేంద్రం నుండి తగినంత సహాయాన్ని పొందడంలో విఫలమైనందుకు, నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయలేక పోయినందుకు రాష్ట్ర శాసనసభను రద్దు చేసి, తిరిగి ఎన్నికలు జరిపి, తెలంగాణా ప్రాంతానికి న్యాయం చేసే వారిని ఎన్నుకోవాలని తీర్మానించింది.

తెలంగాణా యువజన సమితి కార్యవర్గం నిన్న సమావేశమై ఆమోదించిన తీర్మానాలను సమితి సమావేశకర్త శ్రీ ఎస్. యాదవరెడ్డి ఇవాళ పత్రికా ప్రతినిధుల సమావేశంలో విడుదల చేశారు.

కొత్తగా ఏర్పాటు చేస్తున్న అనేక కర్మాగారాలు, సంస్థలలో తెలంగాణా వారిని వదిలిపెట్టి, ఆంధ్ర ప్రాంతం వారికే ఉద్యోగాలు ఇస్తున్నందుకు సమితి కార్యవర్గం తమ నిరసనను, ఆగ్రహాన్ని వెల్లడించింది.

కొత్త ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టదని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను గూర్చి ప్రస్తావిస్తూ, దీనివల్ల ముఖ్యమంత్రికి తెలంగాణా ప్రాంతంపట్ల శ్రద్ధలేదని తెలుస్తోందని, కొత్తప్రాజెక్టుద్వారానే ఈ ప్రాంతం అభివృద్ధి చెందగలదని తీర్మానించింది. తెలంగాణా ప్రాంతానికి ఏటా రెండువేల కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని, ఇది ఎంత మాత్రం చాలదని, అందువల్ల ఏటా ఈ ప్రాంతానికి 20 కోట్ల రూపాయలు కేటాయించాలని మరొక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది.

"స్థానిక" అనే పదానికి సరి అయిన నిర్వచనం చెప్పలేదని, ఎవరి తల్లిదండ్రులయితే తెలంగాణా ప్రాంతంలో జన్మిస్తారో, వారే స్థానికులుగా ఇక్కడ పేర్కొనబడాలని తెలిపింది.

తెలంగాణా ప్రాంతంలోని నీటిపారుదల పథకాలను మెరుగు చేయాలని, బహిరంగ మార్కెట్‌లో రైతులకు రసాయనిక ఎరువులను కంట్రోలు రేటుకు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొకతీర్మానం ఆమోదించబడింది.

—:o:—

పాండిచ్చేరి, జూన్ 17 : కేంద్రపాలిత ప్రాంతమైన పాండిచ్చేరిలో పత్రికజులై పరిశ్రమను ఆరువెలపాటు ప్రజోపయోగకర సర్వీసులుగా ప్రకటించారు.

వైద్య కళాశాలలో సీట్ల సంఖ్య 125 కి తగ్గింపు

("స్వకీయ విలేఖరి")

విశాఖపట్నం, జూన్ 17 : వైద్య కళాశాలలో సీట్లను వచ్చే విద్యాసంవత్సరం నుంచి 125 సీట్లకు తగ్గించడం జరుగుతుందని వైద్యశాఖామంత్రి శ్రీ కె. రాజమల్లు, నేటి ఉదయం యిక్కడ పత్రికా విలేఖరులకు తెలిపారు. ప్రాంతీయమైన ఈ సంఖ్య 100కి తగ్గించబడుతుందని ఆయన చెప్పారు. తాలూకా, సబ్‌తాలూకా ఆసుపత్రులను 30 పడకలుగా స్థాయిపెంచడం జరుగుతుందని, వెనుకబడిన ప్రాంతాలుగా పేర్కొనబడిన వాటిలో ప్రదేశాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఒకదాని స్థాయి పెంచడం జరుగుతుందని ఆయన చెప్పారు.

రాయలసీమ, విశాఖ, శ్రీకాకుళం, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల్లోని కొన్నిప్రాంతాలలోని తాలూకా ఆసుపత్రుల స్థాయిని పెంచడం జరుగుతుందని కూడా ఆయనఅన్నారు.

ప్రతిజిల్లాలోను కేంద్ర ఆసుపత్రికి పోస్టుగ్రాడ్యుయేట్ స్పెషలిస్టు డాక్టరును ఎరువు ఏర్పాటుచేయడం జరుగుతుంది.

వైద్య, ఆరోగ్య మంత్రిత్వశాఖ పంపిణీ అమలు డైరెక్టరేట్ ఏర్పాటుపుతుందని మంత్రి శ్రీ రాజమల్లు చెప్పారు.

విశాఖపట్నంలోని కింగ్‌జార్జి ఆసుపత్రికి రెండు లక్షల రూపాయల విలువైన ఎక్స్‌రే యంత్రం మంజూరు చేయబడింది. గుండెకు శస్త్రచికిత్సచేసే పరికరాలు కూడామంజూరు చేయబడ్డాయి. వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ తెలిపారు.

అయిదవ పంచవర్ష ప్రణాళిక క్రింద కోటిరూపాయల కేంద్ర సహాయంతో కుష్ఠు, బోద వ్యాధుల నివారణకు విస్తరణ పథకం మంజూరైంది. రాష్ట్రంలోని ఆసుపత్రులలో పరికరాలను మరమ్మత్తు చేయడానికి సాంకేతికజ్ఞులను నియమించారు. ఢిల్లీ నగరాల్లో రక్షణ యివ్వబడుతుంది.

మానసిక రోగనివారణ ఆసుపత్రిలో సదుపాయాలు యిప్పటికే బాగాలేవని, లేవు తాము ఆ ఆసుపత్రి సందర్శిస్తామని వైద్య శాఖ డైరెక్టర్ తెలిపారు.

—:o:—

తిరువేంద్రం, జూన్ 17 : కేరళ ఆర్. టి. సి. సిబ్బంది సైమ్మె 25 వేల డిపో పని కేసులలో 20 వేల కేసుల దర్యాప్తు జరుగుతున్నట్లు, దాని బుకర్ మేనేజరు ప్రకటించారు.

హైదరాబాద్ నగర పాలకసంస్థ ప్రత్యేకనిధుల ఏర్పాటు నిబంధనలు

హైదరాబాద్, జూన్ 17 : హైదరాబాద్ నగర పాలక సంస్థకు సంబంధించి 1973 ప్రత్యేక నిధుల ఏర్పాటు, క్రమబద్ధం నిబంధనలను నేడు రాష్ట్ర గెజిట్‌లో ప్రచురించారు.

నగరపాలక సంస్థ నిధిలోని నాలుగు ప్రధానమయిన భాగాలు జనరల్ భాగా, విద్యాభివృద్ధిపాల భాగా, నీటి సరఫరా భాగా, మురుగు నీరుపారుదల భాగాల క్రింద ఋణ తీర్మానం నిధి, ఆస్తుల సమ్మ పరిరక్షణ నిధి ఆరుగురుల నిధి అనే ప్రత్యేక నిధులను మొత్తంగా గాని లేదా ఏ ఒక దానిని గాని కమిషనరు నుంచో నగర పాలక సంస్థ ఏర్పాటు చేయడానికి ఈ నిబంధనలు ఉద్దేశించబడినాయి.

దక్షిణ ఆహార మండలాన్ని పునరుద్ధరించే ఆలోచన లేదు : ఫక్రుద్దీన్ ఆలీ ప్రకటన

మద్రాసు, జూన్ 17 : ఆహార ధాన్యాలకు సంబంధించినంతవరకు దేశం ఎలాంటి క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనవలసిన అవసరంలేదని కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు. బియ్యం విషయంలో తన లక్ష్యాన్ని సాధించగలమన్నారు. అయితేమొ

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. జ్యేష్ఠ బ. త్రయోదశి
1974 జూన్ 18 మంగళవారం
మంగ: బ. త్రయోదశి వ. 4.13. కృత్తిక. సా. 5.22, వర్జ్యం: ఉ. 6.03 మొదలు 7.33 వరకు.

1974 జూన్ 19 బుధవారం
బుధ: బ. చతుర్దశి: వ. 1.32. రోహిణి. వ. 3.27, వర్జ్యం: ఉ. 8.05 మొదలు 9.33 వరకు, రా. 8.30 మొదలు 9.57 వరకు.

వేలంకి శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తమ మనంబునకుం దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. జ్యేష్ఠ బ. త్రయోదశి:
మంగళవారం

పాత కాంగ్రెసు సమావేశం

—:o:—

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెసుపార్టీ రద్దు అయిపోవాలన్న సూచన ఆ పార్టీ సభ్యుల ఆమోదాన్ని పొందగలిగిందనటానికి వీలులేదు. కాంగ్రెసువారు అధికారంలోకి వచ్చిన తరువాత వేషభాషలలో కొన్ని పాత అలవాట్లనే కొనసాగిస్తూ వచ్చినప్పటికీ క్రమంగా గాంధి సిద్ధాంతాలు కొన్నింటికి దూరం అవుతూ వచ్చారనే అనాలి. దేశంలో ఉండే పార్టీలలో ఇంచుమించు అన్నీ ఒకేరకం సిద్ధాంతాన్ని తమ విశ్వాసాన్ని ప్రకటిస్తున్నాయి. కాంగ్రెసుపార్టీకి ప్రత్యేకంగా ఒక "మతం" ఉందనటం సరికాదనిపిస్తుంది. తక్కిన రాజకీయ పక్షాలలోవలెనే కాంగ్రెసు పార్టీలో కూడా ఎన్నో రకాల రాజకీయ సిద్ధాంతాలని బలపరిచేవర్గాలు ఉన్నాయి. సుమారు అయిదు సంవత్సరాల క్రితం కాంగ్రెసు చీలిపోయినప్పుడు సిద్ధాంతాలని అనుసరించి చీలిక ఏర్పడినదన్న ప్రచారం జరిగినప్పటికీ వాస్తవిక దృష్టి, కలవారెవ్వరూ ఆ ప్రచారాన్ని అంతగా నమ్మిఉండరు. శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన్ని స్వీకరించిన వర్గం మాత్రం సామాన్య ప్రజలలో అత్యధిక సంఖ్యాకుల ఆదరాభిమానాలని చూరగొన గలిగినదనటంలో సందేహంలేదు. అప్పటి రాష్ట్రపతి ఎన్నిక సందర్భంలో జరిగినదంతా కొందరిలో "పాత" కాంగ్రెసుపట్ల కొంత సానుభూతి కలిగించి ఉండవచ్చు కాని ఈ సానుభూతి ఆ పార్టీకి అంతగా తోడ్పడినట్లుతోచదు. ప్రస్తుతం పాత కాంగ్రెసు కొత్త కాంగ్రెసుని అధికారంలోనుంచి తొలగించ గలిగిన స్థితిలో ఏ మాత్రంలేదు. ఇతర రాజకీయ పక్షాలు కొన్ని తమ బలహీనతలని గుర్తించి వాటికి తగినట్లు నడుచుకుంటున్నాయి. ఉదాహరణకి భారత కమ్యూనిస్టుపార్టీ ద్వారానే సాధించగలిగినది సాధించటానికి ప్రయత్నిస్తోందనవచ్చు. పాత కాంగ్రెసు నాయకుల ఉద్దేశాలు ఏమిటో ఇంకా స్పష్టంగా తెలియటంలేదు. ప్రజలలో కొత్త చైతన్యం తీసుకు రావాలనీ, భారత దేశంలోని పరిస్థితులకి అనుగుణంగా ఉండే అభివృద్ధి పథకాలని అమలు పరచాలనీ తమ కలకత్తా సమావేశంలో వారు అన్నారు. వారు అనుకున్న పనులు చెయ్యటంలో ఎంతవరకు కృతార్థులవుతారో చెప్పటం కష్టం. ఇంతలో రెండు కాంగ్రెసుల మధ్య తేడాలు తగ్గిపోయే ధోరణి మరింత బలపడవచ్చు.

సముద్ర జలాల సమస్యలపై సమగ్రఒప్పందానికి భారత్ కృషి

న్యూఢిల్లీ, జూన్ 17 : సముద్ర జలాలకు సంబంధించి ఒక వివరమయిన ఒప్పందంకోసం భారత్ కృషి చేస్తుంది. వెనిజులాలో కారకాస్‌వద్ద ఈ నెల 20 నజరుగనున్న సముద్ర శాసనాల మహాసభలో మూడు అంశాలపై ఇట్టి ఒప్పందాన్ని భారత్ కోరగలదు. అవి 12 మైళ్ళ మేర సముద్రజల ప్రాంతం, 200 మైళ్ళ మేర ఆర్థిక—మత్స్యమండలం, ఖండాంతర పరిధి గురించిన స్పష్టమయిన నిర్వచనం.

సుమారు 5 వేల మంది ప్రతినిధులు 149 దేశాల నుంచి హాజరవుతారు. వదిన్నారాలపాటు జరిగే ఈ సమావేశాలు ఈ శతాబ్దంలోనే అత్యంత ప్రాముఖ్యం గలవిగా పరిగణింపబడుతాయి. క్రమంగా ఒక అంతర్జాతీయ సముద్ర గర్భ విషయాల సంస్థ ఏర్పాటుకు వీలు కలుగుతుంది. ఆ సంస్థకు సముద్రగర్భ సంపద అన్వేషించి మానవాళి శ్రేయస్సుకు ఆ సంపదను వినియోగం చేసే అవకాశం కలుగుతుంది.

సముద్రమే లేని దేశాల ప్రయోజనాలు, హక్కుల రక్షణ, సముద్ర జలాలలో పరిహద్దు తగాదాల పరిష్కారం గురించి కూడా ఈ సమావేశాలలో పరిశీలించడం జరుగుతుంది.

ఈ అంశాలన్నీ భారత్‌కు చాలా ముఖ్యమయినవి. ఎందుకంటే సముద్రమంటూలేని భూటాన్, నేపాల్ వంటి దేశాలతో వ్యవహరించవలసిన అవసరం ఎర్పడివున్నది. పైగా బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్, ఇండోనేషియా వంటి దేశాలతో సముద్ర సరిహద్దుల గురించికూడా తెల్పుకోవలసి వస్తున్నది.

భారత్—ఇండోనేషియాల మధ్య సముద్ర సరిహద్దులు గురించిన ఒప్పందం ముసాయిదాను మంత్రివర్గంలో నిన్నటి సమావేశంలో ఆమోదించినట్లు తెలిసింది. భారత్ ఈ సమావేశానికి చాలా ప్రాముఖ్యం ఇస్తున్నది. దాదాపు 4 వేల మైళ్ళ మేర సముద్రతీరం వున్నది. 1280 దీవులు వున్నవి.

ఒక ఉన్నతస్థాయి ప్రతినిధి వర్గం న్యాయశాఖమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నాయకత్వాన ఈ నెల 16న వెనిజులాకు బయలుదేరి వెడుతున్నది.

సముద్ర జలాల కలుషితం కాకుండా చూడడం, శాస్త్రీయ పరిశోధనను క్రమబద్ధం గావించడం గురించి కోస్తాదేశాలు శ్రద్ధ వహించాలని తమ అధికారాలు చెలాయించాలని భారత్ ఈ సమావేశంలో కోరుతున్నది.

200 మైళ్ళ మేర ఆర్థిక మండలం గురించి శాసనం రచ్చ, అనేకరకా తదితర పెద్ద విషయాలు మొదట్లో వ్యతిరేకించాయి. కాని గత కొద్ది నెలలుగా ఆమోదిస్తున్న సూచనలు కనుపించాయి.

—:o:—

బ్రస్సెల్స్‌లో నాటో రాజ్యాల అధినేతల సభ

బ్రస్సెల్స్, జూన్ 17 : అధ్యక్షుడు శ్రీ నిక్సన్, అట్లాంటిక్ కూటమిలోని ఇతర రాజ్యాల నాయకులు జూన్ 26వ తేదీన ఇక్కడ అధినాయక సమావేశానికి హాజరవుతారని ఉత్తర అట్లాంటిక్ సంధి రాజ్యాల వ్యవస్థ నిన్నరాత్రి ప్రకటించింది.

శ్రీ నిక్సన్ మాస్కోలో తాము జరుపనున్న చర్చలను గూర్చి అట్లాంటిక్ కూటమి రాజ్యాలకు వివరించదలచుకుని బ్రస్సెల్స్‌సమావేశాన్ని ఏర్పాటు చేశారనీ, ఆయన ఆహ్వానాన్ని ఆ రాజ్యాల ప్రభుత్వాధినేతలకు తాము అంగీకరించనీ నాటో ప్రధాన కార్యదర్శి శ్రీ జోసెఫ్ లున్స్ తెలియజేశారు.

శ్రీ నిక్సన్ పశ్చిమాసియా నుంచి మాస్కో అధినాయక సమావేశానికి వెడుతూ బ్రస్సెల్స్‌లోని నాటో ప్రధాన కార్యాలయంలో జరిగే ఈ సమావేశంలో పాల్గొంటారు.

సెంటో సమ్మేళన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్‌తో తాము ఇరువురున్న సమావేశం గూర్చి నాటో కూటమిలోని మిత్రదేశాలను సంప్రదించేందుకే శ్రీ నిక్సన్ ఈ సమావేశం ఏర్పాటు చేశారని నాటో ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఉమ్మడిగా ఆసక్తిగల ఇతర విషయాలను గూర్చి కూడా సమావేశంలో చర్చలు జరుగుతాయని ఆయన చెప్పారుగాని, వివరాలు తెల్పలేదు.

—:o:—

బ్రతుకుమీద రోత: అయిదుగురి మృతి

కోయంబత్తూరు, జూన్ 17 : ఇక్కడకు 50 కిలో మీటర్ల దూరంలోని అంధియూర్‌లో ఒక కుటుంబంలోని మొత్తం అయిదుగురు సభ్యులు విషం తీసుకుని మరణించిన సంఘటన గురించి నేడిక్కడ తెలియవచ్చింది.

జీవితంపట్ల విరక్తిపుట్టి తామిద్దరమే కట్టుకోకుండా పెద్ద వ్రాసిన లేఖ పోలీసులు లభించింది. మరణించినవారిలో ముగ్గురు పిల్లలు మూడు నుంచి ఏడు ఏండ్ల మధ్య వయస్సు వారు వున్నారు.

గోదావరిబరాజ్ నిర్మాణంలో లోపాల దర్యాప్తుకు విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జూన్ 17 : తూర్పు గోదావరి జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 13న ఇక్కడ అధ్యక్షులు శ్రీ ఎస్. వి. వి. పి. శ్రీంద కె. సత్యనారాయణ అధ్యక్షత జరిగింది.

ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మృతికి సంతాపం తెలిపిస్వర్గీయునివట్ల గౌరవ సూచకంగా 10నిమిషాలు సభ వాయిదావేశారు.

ఆ తరువాత తిరిగి ప్రారంభమైన పరిషత్ సమావేశంలో పరిషత్ అధ్యక్షులు ఉభయ గోదావరి జిల్లాల సంపన్న స్థితికి కారకులైన గోదావరి ఆనకట్ట నిర్మాత సర్ఆర్థర్‌కాటన్ జీవిత విశేషాలు ఆయన కృషి తెలుపుతూ గ్రంథం ప్రచురించడానికి అనుమతించాలని తీర్మానం ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది. ఈ గ్రంథ ప్రచురణకు 60వేల రూపాయల పరిషత్ నిధుల నుండి అడ్వాన్సుగా ఇవ్వడానికి ప్రభుత్వం అనుమతించింది. లాభం నష్టం లేని పద్ధతిని ఈ గ్రంథం విక్రయించి డబ్బు రాబట్టుకుంటారు.

గోదావరి బరాజ్ నిర్మాణంపై శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (ఎం. ఎల్. ఎ) ఒక తీర్మానం ప్రతిపాదిస్తూ ఈ బరాజ్ నిర్మాణంలో లోపాల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. డబ్బు దుబారా అవుతున్నదంటూ ఈ బరాజ్ ఎంతకాలం నిలువగలదో సందేహాస్పదంగా ఉన్నదన్నట్లుగా ఆయన అన్నారు. భారత ఆడిటర్ జనరల్ చీఫ్ కంట్రోలర్ బరాజ్ నిర్మాణం గురించి పేర్కొన్న లోపాలను శ్రీ ప్రభాకరరావు ఉదహరించారు. బరాజ్ నిర్మాణంలోగల లోపాలను దర్యాప్తు చేయించడానికి ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించాలని లోపాలు సరిదిద్దుతూ, ప్రజల మనస్సులలోని భయాందోళనలను పోగొట్టాలని సభలో తీర్మానం చేశారు.

జిల్లాలోని కరువు ప్రాంతాలు ఏవో కలెక్టరు నుండి తెలుసుకుని, ఆ పిమ్మట నిర్ణయం చేయాలని, అంతేగాని ఇప్పుడు చేస్తున్నట్లుగా ఏదో ఒకటి రెండు సమితులకు డబ్బు మంజూరు చేసి పూరుకునే పద్ధతి తగదని శ్రీ పంతం పద్మనాభం (ఎం. ఎల్. ఎ) ప్రతిపాదించిన తీర్మానం ఆమోదిస్తూ ప్రభుత్వాన్ని పరిషత్ కోరింది.

రసాయనిక ఎరువులను పాత ధరలకే రైతులకు ప్రభుత్వం అమ్మాలని కొత్త ధరలకు రైతులు ఎరువులను కొనుక్కోలేరని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

1969 తుపాను సందర్భంగా ధ్వంసమైన వాటి మరమ్మతుల విషయంలో బకాయి మొత్తాలను సమితులు చెల్లించాలని కోరకుండా ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని సమితుల వద్ద డబ్బులేదని శ్రీ ఎస్. వి. సోమరాజు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఆమోదించింది.

కోస్తా జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలను రాయలసీమ ప్రాంతంలో సమంగా చూచి ఆ ప్రాంతపుదికాస్తైనే అభివృద్ధి నిధులను ఖర్చు పెట్టాలని ప్రభుత్వాన్నికోరుతూ శ్రీ వి. వి. కృష్ణంరాజు బహద్దూర్ (హాజీ ఎం. ఎల్. ఏ) ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఆమోదించింది. వెనుకబడిన తరగతులపిల్లల కోసం ప్రభుత్వ హాస్టళ్లలో సీట్లు పెంచాలని, మెట్ట ప్రాంతాలలోనే గాక డెల్టా ప్రాంతాలలో సైతం గ్రామాలలో చౌక డిపోలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

జిల్లాలో ఆహార పరిస్థితి గురించి కలెక్టరు శ్రీ రంగాచారి సమీక్షిస్తూ ఇంతమటుకు 75 వేల టన్నుల బియ్యం సేకరించడం జరిగిందని గత 12 ఏళ్లలో ఇంత మొత్తం సేకరించడం ఇదే ప్రథమమని అన్నారు. ఇంకా ఎక్కువ చౌక డిపోలు పెట్టవలసిన అవసరం ఉందని ఆయన అంగీకరించారు. పంపిణీ వ్యవస్థను మెరుగు పరచడానికి శాసన సభ్యుల సహకారాన్ని ఆయన అర్థించారు. పరిశ్రమలు అయిన తరువాత వ్యవసాయ కూలీలకు పనిమీద ఉండదని, కంట్రోలు ధరలకు బియ్యం సప్లయి చేయకపోతే పరిస్థితి ప్రమాదకరంగా తయారవుతుందని పరిషత్‌అధ్యక్షులుఅన్నారు.

డాంగే 'మోసం': నాగిరెడ్డి విమర్శ

అనంతపురం, జూన్ 17 : రైల్వే పనివారి సమ్మె సందర్భంలో పరోక్షంగా ప్రభుత్వాన్ని బలపరుస్తూ వివిధ రకాల ప్రకటనలు చేసి శ్రీ డాంగే రైల్వే ఉద్యోగుల ఉద్యమాన్ని మోసం చేశారని విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి విమర్శించారు.

ఇటీవల యిక్కడ శ్రీ సి. నారాయణ అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ, రైల్వేసమ్మె విషయంలో ప్రభుత్వ వైఖరిని ఆయన ఖండించారు. దేశంలో కార్మిక తరగతుల వారికి గుణపాఠం నేర్పాలన్నదే శ్రీమతి గాంధి ఉద్దేశంగా కనిపిస్తుందని, తగాదా పరిష్కారానికై సంప్రతింపులు జరుపాలని నిజంగా అమెకు లేదని శ్రీ నాగిరెడ్డి అన్నారు.

శ్రీ కె. రామకృష్ణారెడ్డి, శ్రీ రామిరెడ్డి కూడా ప్రసంగించారు. (స్వ. వి)

—:o:—

అణుధూళివ్యాప్తి : పాక్ ఆరోపణ

ఇస్లామాబాద్, జూన్ 17 : భారత్ భూగర్భంలో జరిపిన అణుశక్తి పరీక్ష తర్వాత రేడియోధార్మికఅణుధూళినితామునుగొన్నట్లు పాకిస్తాన్ అణుశక్తి సంస్థ నిన్న ప్రకటించింది.

పాకిస్తాన్ సరిహద్దుకు 64 కిలోమీటర్ల దూరంలో దీనిని కనుగొనడం జరిగిందని ఆ ప్రకటన తెలిపింది.

అయితే భారత్ 18వ తేదిన రాజస్థాన్‌లోని పోఖరాన్ ప్రాంతంలో అణుశక్తి పరీక్ష జరిపినట్టు ప్రకటిస్తూ, పరీక్షవల్ల రేడియోధార్మిక అణుధూళి ఏమీ వ్యాపించలేదని స్పష్టం చేసింది.

"మన రాష్ట్రపతులు" అనే ఆంగ్ల గ్రంథాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి న్యూఢిల్లీలో ఆవిష్కరించారు. ఆ గ్రంథ రచయిత శ్రీ ఎం. ఎ. నాయుడు (ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు) ఆ గ్రంథం ప్రతిని ప్రధానికి అందజేస్తున్న దృశ్యం.

ఈ యేడు 224 కోట్లు అదనపు నిధుల సేకరణ: రాష్ట్రాల యత్నం

న్యూఢిల్లీ జూన్ 17 : 1974—75లో రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం 224 కోట్ల రూపాయల అదనపు నిధులను సమీకరించటానికి నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ వర్గాలద్వారా తెలుస్తున్నది. అదనపు నిధుల సేకరణకు అప్పుడే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు కూడా ప్రారంభించాయి.

వార్షిక ప్రణాళికలపై చర్చల సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం 227 కోట్ల రూపాయల మేరకు అదనపు నిధుల సమీకరణకు వాగ్దానాలుచేశాయి. అయితే ఈ సమీకరణలో బీహార్, మధ్యప్రదేశ్ మొదలైన కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడి వున్నాయి.

మొత్తం 224 కోట్ల రూపాయల అదనపు నిధులను సమీకరించటానికి కృషి జరుగుతున్నప్పటికీ కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వోటర్ డ్రాప్టులను తీసుకొనటం చేస్తున్నాయి. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు రిజర్వు బ్యాంకు వోటర్ డ్రాప్టు సౌకర్యాన్ని గూడా నిలిపివేసింది. ఇవన్నీ కేంద్రానికి ఆందోళన కలిగిస్తున్నాయి.

పోయినవారం కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చవాన్ రాష్ట్ర ప్రభుత్వాలకు ఒకలేఖ వ్రాస్తూ కేంద్రంనుండి ప్రత్యేక సహాయాన్ని ఆశించవలదని హెచ్చరించారు.

కేంద్రం తన ఉద్యోగులకు కరువుభత్యాన్ని అదనపాదనపా పెంచటంవలన రాష్ట్ర ప్రభుత్వాలు గూడా ఇదే విధంగా పెంచవలసి వస్తున్నది. అందుచేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులకు కరువు భత్యాన్ని పెంచటం విషయంలో ఒకవిధమైన పద్ధతి అవలంబించాలని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మీనన్ కేంద్రానికి గట్టిగా ఒక లేఖ కూడా వ్రాశారు.

వ్యవసాయ రంగంపై ఆదాయపు పన్ను విధించాలని రాజ్య సంఘం చేసిన సిఫార్సును రాష్ట్ర ప్రభుత్వాలేవీ అమలు చేయటం లేదు. అదనపు నిధులను సమకూర్చటానికి ఇది ఒక మంచి మార్గమే అయినప్పటికీ వివిధ కారణాలచేత హర్యానా తప్ప ఏ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంపై పన్ను విధించటానికి సిద్ధంగాలేదు.

—o—

దొంగ కరెన్సీనోట్ల ముఠా అరెస్టు

మైసూరు, జూన్ 17 : దొంగ కరెన్సీ తయారు ఆరోపణలతో అయిదుగురిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ముద్రణ పరికరాలను ముద్రించిన నోట్లను స్వాధీనపరచుకున్నారు కేసు దర్యాప్తు సాగుతున్నది.

ఆజాంజాహి మిల్స్ ఉత్పత్తిలో గత ఏడాది 35 శాతం ఎగుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 17: జాతీయ జవుళి సంస్థ స్వాధీనం చేసికొన్న ఆజాంజాహి మిల్స్ ఇప్పుడు ప్రతిపిలా లాభాలు గడిస్తోంది. నిర్వహణకు పెట్టుబడిలేక, అధిక నష్టాలకు లోనయిన సమయంలో ఈ మిల్లును 1971 ఏప్రిల్ 31 న ఈ సంస్థ తీసుకుని ఆధునిక యంత్రాలను ఏర్పాటు చేసింది.

మిల్లు ప్రధాన నిర్వహణాధికారి శ్రీ ప్రేమ్‌రాజ్ మధుర్ ఇప్పుడే మిల్లు సాలీనా రు. 5 కోట్ల విలువగల వస్త్రాలను తయారు చేస్తున్నదనీ, 1974 ఏప్రిల్‌లో ముగిసిన మొదటి ఆరు నెలలలోను రు. 16.5 లక్షల లాభాన్ని ఆర్జించిందని చెప్పారు.

ప్రస్తుత ఏర్పాట్ల ప్రకారం ఈ మిల్లులో జాతీయ జవులిసంస్థకు 51 శాతం వాటాలు, రాష్ట్ర ప్రభుత్వానికి 49 శాతం వాటాలు ఉన్నాయి. వివిధరకాల వస్త్రాలను తయారు చేయడానికి రు. 88 లక్షలు ఖర్చుతో అధునీకరణచేసే పథకం అమలు చేయదలిచారు. ఈ మిల్లు ఉత్పత్తిలో గత ఏడాది 35 శాతం ఎగుమతులు అయ్యాయి. ఆధునీకరణ కార్యక్రమం మరో ఏడాదిలో ముగుస్తుందనీ, అప్పుడు ఇంకా మంచి ఫలితాలు ఉండగలవనీ శ్రీ మధుర్ అన్నారు.

రాజీనామా చేయని బీహార్ శాసనసభ్యుని అగచాట్లు

రాంచి, జూన్ 17 : శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేయనందుకు బీహార్ శాసన సభ్యుడు శ్రీ రామ్‌తహల్ చౌదురిని నవనిర్మాణ సమితి సభ్యులు నడుంచుట్టు యినుపగొలుసులు వేసి నిన్న పట్టణ రాజవీధివెంట వూరేగించారు.

శ్రీ చౌదురి యిటీవల జనసంఘ్‌కు రాజీనామా చేశారు. సమితి కార్యకర్తలు తిట్టుతిట్టారు. పోలీసులు ఎవరులేరు.

పడిపోట్టగానే శ్రీ చౌదురి వారండా పోలీసు స్టేషనుకు వెళ్ళారు.

సుందరకాండ

—యామిజాల పద్మనాభస్వామి

62 వ సర్గ

అంగదస్య ముఖాత్ శ్రుత్వా
వచనం వానరర్షభాః 4
సాధు సాధ్వితి సంహృష్టా
వానరాః ప్రత్యపూజయన్
ఆలా అంగదుని నోట ఆ మాట రాబడమే తడవు వానరులు సంతోషంతో ఎగిరి గంతులు వేశారు. మేలు మేలన్నారు.
పూజయిత్వాంగదం సర్వే
వానరా వానరర్షభమ్ 5
జగ్ముర్మధువనం యత్ర
సహ వేగ ఖరద్రుమం
యువరాజుని ప్రస్తుతించి రేకలు. చెట్టుని నది వేగంలాగా పదుపునాన్ని ప్రవేశించారు. (నది గట్టుపై నున్న చెట్లనూ పెట్టుకుంటూ వేగంతో ప్రవహించే విధంగా వానరులు మధువనంలో మహావేగంతో ప్రవేశించారని భావం)
రే ప్రవిష్టా మధువనం
పాలా నాక్రమ్య శక్తినః 6
అతిసర్గాచ్చ పటవో
దృష్ట్వా శ్రుత్వావమైథిలీం
సీతాదేవిని చూసి ఆమె చరిత్ర విని వచ్చిన వారం మనం. (ఆ పని చేసి వచ్చిన హనుమంతుడు మన బృందంలో ఉన్నాడు. మన మెంతో సమర్థులం) మనకే సాధ్యం కానిదేది? పైగా యువరాజు ఆజ్ఞ అయింది. అని వానరవీరులు తోటలో ప్రవేశించి గుమిగూడి అడ్డు వచ్చిన వనపాలకులను పట్టుకుని కాళ్ళూ చేతులూ ఆడడానికి వీలుకాకుండా చెట్లకి కట్టివేశారు. మమ్మల్ని అడ్డుకునే మొనగాళ్లా మీరు? అని ముదలకించారు.

(ప్రవేశించి ముందు చేసిన పని అది.

(వ శే ష ం)

కార్మికసంఘాలపై రాజకీయ వాదుల పెత్తనం తగదు : అశోక్ మెహతా హెచ్చరిక

కలకత్తా, జూన్ 17 : రాజకీయ నాయకులు కార్మికోద్యమ కార్యకలాపాలపై పెత్తనం సాగించరాదని, శ్రామిక వర్గానికి మార్గదర్శకులుగా ఉండాలని సంస్థాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆశోక్‌మెహతా విన్న కోరారు.

నిన్న ఉదయం తమ పార్టీ కార్మిక విభాగం సమావేశంలో ప్రసంగిస్తూ, కార్మిక సంఘాల నాయకులు కార్మికోద్యమాన్ని చీల్చరాదని ఆయన హెచ్చరించారు. కార్మికులకు నష్టం కలిగించి రాజకీయ ప్రయోజనం పొందడానికి ప్రయత్నించరాదని, కార్మిక సంఘాల పనిలో కార్మికులకు తోడ్పడడం ప్రధాన కార్యక్రమంగా ఉండాలని ఆయన కోరారు.

కార్మిక సంఘాల కార్యకర్తల వర్గాన్ని సృష్టించడానికి రాజకీయ నాయకులు ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కార్మికులకు సంబంధించిన పనిని, వివిధ రాష్ట్రాలలో పార్టీ సాగించే కార్మిక సంఘ కార్యకలాపాలను సమన్వయ పర్చడానికి సంస్థా ఎ. ఐ. సి. సి. ఆఫీసులో పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ మనూభాయ్‌పటేల్, పార్లమెంట్‌సభ్యుడు శ్రీ ప్రసన్నభాయ్ మెహతా ఆధ్వర్యాన ఒక కేంద్రం ఉండాలని కార్మిక విభాగం సిఫార్సు చేసింది. అలాగే ఎ.ఐ.సి.సి. లోను.పి. సి. సి.లో జిల్లాకాంగ్రెసు సంఘాలలోను కార్మికులకు సంబంధించిన పనిని, కార్మిక సంఘాల కార్యకలాపాలను చూడడానికి ఒక్కొక్క కార్యదర్శి ఉండాలని కూడా కార్మిక విభాగం సూచించింది.

కార్మిక సమస్యలను చర్చించడానికి ఢిల్లీలో గాని, అహ్మదాబాద్‌లోగాని పార్టీ కార్మిక కార్యకర్తల అఖిలభారత సభ జరపాలని కూడా కార్మిక విభాగం కోరింది.

—o:o—

అరబ్‌లపట్ల అమెరికా విధానంలో మార్పు

కువైట్, జూన్ 17 : పశ్చిమాసియాలో అధ్యక్షుడు నిక్సన్ ప్రస్తుత పర్యటనవల్ల అరబ్‌లపట్ల అమెరికా విధానంలో మార్పు గోచరించినట్టు కువైట్ పేర్కొన్నది.

అరబ్‌ల విషయంలో అన్యాయంగా వ్యవహరిస్తూ వచ్చినపూర్వపు అమెరికన్ విధానంలో మార్పు వచ్చినదనడంలో సందేహం లేదని కువైట్ విదేశాంగ మంత్రి అబ్దుల్ అజీజ్ హుస్సేన్ అన్నారు.

ఆక్రమిత అరబ్ భూభాగాల విమోచనం పాలస్తీనా ప్రజల హక్కుల పునరుద్ధరణకు మార్గం కనుగొన బడగలదని తాము ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

భారత నౌకాసంస్థ విస్తరణ కార్యక్రమం

కలకత్తా, జూన్ 17 : 1977 నాటికి భారత నౌకా సంస్థ 46 లక్షల డి. డబ్ల్యు. టి. మేరకు నౌకనిర్మాణ విస్తరణ కార్యక్రమాన్ని అమలు జరుపుతుందని సంస్థ అధ్యక్ష పదవిని యిటీవల స్వీకరించిన అడ్మిరల్ ఎస్. ఎం. నందా నిన్న యిచ్చట విలేఖరుల సమావేశంలో చెప్పారు.

భారత నౌకా సంస్థకు ప్రభుత్వం నుండి అందే సహాయంగాక, బయటనుండి తేలిక షరతులపై సహాయాన్ని పొందటానికి తమ సంస్థ కృషి చేయగలదని అడ్మిరల్ నందా అన్నారు.

ప్రస్తుతం భారతీయ నౌకలు దేశం ఎగుమతి చేసే సరుకులు, దిగుమతి చేసుకునే సరుకులలో 20శాతాన్ని మటుకు రవాణాచేస్తున్నాయి. త్వరలో 50 శాతం సరుకులను యవి రవాణా చేయగలస్థితికి చేరుకుంటాయి అని ఆయన వివరించారు.

తూర్పుగోదావరి బాలనేరస్తులకు ప్రత్యేక సంస్థ

రాజమండ్రి, జూన్ 17 : ఇక్కడ బాలనేరస్థుల కోసం ఇటీవల ప్రత్యేకంగా ఒకసంస్థ ఏర్పాటు చేయబడింది. జిల్లా ప్రొబేషన్ ఆఫీసరు, ఈ సంస్థ ఇన్‌ఛార్జి అయిన శ్రీ బి. సత్యనారాయణ తెలియ చేశారు. తూర్పుగోదావరి జిల్లాలోని బాలనేరస్థులందరిని ఇక్కడికి తీసుకువచ్చి విచారణ జరిగేటంత కాలము ఈ సంస్థలో నిర్బంధంలో ఉంచాలని ఉద్దేశ్యం. ఈ సంస్థను ప్రత్యేకం ఏర్పాటు చేయడంలో మరో ముఖ్య ఉద్దేశ్యం సబ్‌జైలులో పెద్ద నేరస్థులతో కలసి బాలనేరస్థులను ఉంచితే ఇంకా చెడిపోతారు గాబట్టి, వారిని ప్రత్యేకంగా ఉంచడం మంచిది.

ప్రస్తుతం ఈ సంస్థలో 15 మంది బాలురు ఉన్నారు. రాజమండ్రిలో బాలనేరస్థులను విచారించడానికి ప్రత్యేక న్యాయస్థానం ఇంకా ఏర్పాటు కావలసి ఉన్నది. (స్వ. వి)

—o:o—

కొట్టాయం, జూన్ 17 : కేరళకాంగ్రెస్‌లో కొత్తగా కిసాన్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 30న కిసాన్‌సభ జరుపదలచారు.

మే 8 నాటి సమ్మెకు ముందు రద్దయిన అన్ని రైళ్లపునరుద్ధరణ

న్యూఢిల్లీ, జూన్ 17 : ఏప్రిల్ 27న, మే 8 నాటి రైల్వే సమ్మెకు ముందు చాలా రైల్వే మండలాలలో రద్దు చేయబడిన మెయిలు, ఎక్స్‌ప్రెస్ రైళ్లను అన్నిటినీ పునరుద్ధరించినట్లు రైల్వేశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ముఖ్యమైన కొద్ది రైళ్లను మాత్రం యింకా పునరుద్ధరించవలసి ఉన్నదని ఆయన చెప్పారు. ఇవి : వారానికి రెండు సార్లు నడిచే న్యూఢిల్లీ—హావురా రాజధాని ఎక్స్‌ప్రెస్, బొంబాయి—లక్నో జనతా ఎక్స్‌ప్రెస్, ఉత్కల్ ఎక్స్‌ప్రెస్, కాళి ఎక్స్‌ప్రెస్.

ఈ రైళ్లు గూడా యీ నెలాఖరుకు పునరుద్ధరించబడతాయని ఆయా రైల్వే మండలాల జనరల్ మేనేజర్లు యిటీవల సమావేశంలో రైల్వేబోర్డుకు హామీయిచ్చారు.

ఇటీవలి రైల్వే సమ్మెకు రాజకీయ ఉద్దేశ్యాలే కారణమని ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, మొన్న యిక్కడ విదేశీ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో పేర్కొన్నారు.

ఆ సమ్మె సాధారణ సమ్మె అని మేము భావించలేదు. సమ్మె నాయకులు రాజకీయ వాదులు. ప్రతిదీ రాజకీయ స్థాయిలోనే వారు మాట్లాడుతూ వచ్చారు.వారి కోర్కెలు విపరీతమైనవి.

కార్మికుల శ్రేయస్సును గురించి ప్రభుత్వం ఎప్పుడూ పాటుపడుతూనే ఉంది. ఒక వ్యవస్థగా ఏర్పడిన విస్తృతమైన వర్గాల శ్రేయస్సును గూడా దృష్టిలో పెట్టుకొనవలసి ఉంటుంది. మన కార్మికులకు సహాయపడటానికి వారికి ఉత్తమ సౌకర్యాలు కల్పించటానికి ప్రయత్నించటంలో మనము శ్రమపడుతూ ఉండటమే మన ఆర్థిక సమస్యలు కొన్నిటికికారణము అని ప్రధాన మంత్రిచెప్పారు. ఉత్తమ సదుప

సంస్థాకాంగ్రెస్ స్వరూపం మార్పు: ఎ.ఐ.సి.సి. నిర్ణయం

కలకత్తా, జూన్ 17: సంస్థా కాంగ్రెసు అహింసాయుతమైన ప్రజా ఉద్యమాలకు అంకితమయే "సత్యాగ్రహుల" పార్టీగా మార్పు చెందుటకు నిర్ణయించుకున్నది.

పార్టీ విధాననిర్ణాయక సంఘం వ్యవహరించే (సంస్థా కాంగ్రెసు) అఖిలభారత కమిటీ దేశం మొత్తం మీద ఒక లక్ష మంది సత్యాగ్రహులను రిక్రూట్ చేసుకొనుటకు అక్టోబరు 2వ తేదీ, తుది గడువుగా నిర్ణయించింది. ఈ మేరకే పార్టీ నిబంధనావళికి తగు సవరణలు చేసే బాధ్యత అధికారాలను పార్టీ కార్యవర్గపు ఉప సంఘం ఒకదానికి సంస్థా కాంగ్రెసు అఖిలభారత కమిటీ అప్పగించింది.

అఖిలభారత సంస్థా కాంగ్రెసు కమిటీ రెండు రోజుల సమావేశాన్ని నిన్న సాయంకాలం ముగింపుచేస్తూ పార్టీ అధ్యక్షులు శ్రీ అశోక్‌మెహతా, "ఇప్పుడు పార్టీకి నూతన చైతన్యం వచ్చింది"అన్నారు.

కొత్తదిక్కా నిశ్చయాలతో, ఇహలోక శక్తి ఉత్సాహముతోనూ కలకత్తా మహానగరాన్నుంచి, వెడుతున్నాము"అని శ్రీ మెహతా ఉద్ఘాటించారు.

బీహారులో అసెంబ్లీ రద్దుకోసం జరిగే ఉద్యమానికి మద్దతుగా, బీహారులోనిసంస్థా కాంగ్రెసు శాసన సభ్యులు రాజీనామా చేసేట్లుగా అందుకుతగు చర్యలు గైకొనవలసిందిగా బీహారులోని పార్టీ నాయకులకి అధికారం ఇస్తూ కమిటీ ఒక తీర్మానం ఆమోదించింది.

ఉన్నతస్థాయిలలో, అవినీతిని అంతం చేసేందుకు ఉద్దేశించిన ఉద్యమాన్ని, ఘనంగా విజయవంతం చేసేందుకు అన్ని విధాలైన త్యాగాలను చేయుటానికి సిద్ధంగా వుండాలని రాష్ట్రంలోని పార్టీ సభ్యులకు శ్రీ మెహతా ఉద్బోధించారు.

కమిటీ మొన్నటి సమావేశంలో "జాతీయ పునరుజ్జీవన లక్ష్య సాధనకు కార్యక్రమం" ప్రతిపాదించింది. ఆ కార్యక్రమం ఎటువంటి ఆడంబర లక్షణం లేనట్టిదని శ్రీ మెహతా అభివర్ణించారు.

కదలికలేకుండా మురుగెత్తి నిల్చిపోయిన ఆర్థిక ప్రగతి నిరాటంకంగా సాగటానికి వీలుగా ఉత్పత్తిస్థానాలవద్ద ఆటంకాలన్నింటినీ నిర్మూలించవలసిన ఆవశ్యకత వుందనే ఆ కార్యక్రమ సందేశాన్ని దేశంలో నలుమూలలా ప్రచారం చేయాలని కమిటీ సభ్యులందరకూ శ్రీ మెహతా విజ్ఞప్తి చేశారు.

దేశంలో ఎన్నికల నిర్వహణ పద్ధతి, ప్రజాభిప్రాయదర్పణంగా వుండేట్లు చేయుటకు 9 సంస్కరణలు ప్రతిపాదిస్తూ పార్టీ కమిటీ, సుదీర్ఘ తీర్మానం చేసింది ముగ్గురు సభ్యులు ఎన్నికల సంఘం వుండాలని వోటు చేయుగల వయస్సు 18 ఏండ్లకు తగ్గించాలని యీ ప్రతిపాదిత సంస్కరణలలో ముఖ్యం.

పార్టీని పునరుజ్జీవింపచేసేందుకు చర్యలు గురించి ఒక అనధికార తీర్మానాన్ని డాక్టర్ సుశీలానయ్యార్ ప్రతిపాదించారు. ఈ తీర్మానం నేడు అఖిలభారత సమావేశంలో పరిశీలించబడుతుంది.

నాల్గు ప్రదేశ్ కమిటీలు తమ తమ రాష్ట్రాలలో నేడు అఖిలభారత పార్టీ కమిటీ సమావేశాన్ని జరపాలని, కోర్కె వెలిబుచ్చుతూ అహ్వానించినవనీ, తదుపరి 'సమావేశస్థల నిర్ణయం తరువాత జరుగుతుందనీ శ్రీ మెహతా చెప్పారు.

అక్రమనిల్వలనిరోధానికి, అవినీతినిర్మూలనకు ప్రభుత్వానికి సహకారం: దేశ ప్రజలకు ప్రధానమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 17: అక్రమనిల్వలు బ్లాక్ మార్కెటింగ్, అవినీతి నిర్మూలన కృషిలో ప్రభుత్వానికి ప్రజలు చేయూత నివ్వాలనీ, దేశంలో అత్యవసర వస్తువుల విషయంలో కృత్రిమపు కొరతను సృష్టించే వారిని బయటపెట్టడంలో ప్రభుత్వముతో ప్రజలు సహకరించాలనీ, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, నిన్న విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ (గ్రామీణ ప్రాంతం) కాంగ్రెసు కమిటీ రెండు రోజుల సమావేశం ముగింపు సభలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, అత్యవసర వస్తువుల విషయంలో కనిపించేసేటంత పెద్ద తీవ్రమయిన కొరత నాస్తవానికి లేదు, అని పేర్కొన్నారు.

ధరల పెరుగుదల అరికట్టుటకు ప్రభుత్వం తాయశక్తులా కృషి చేస్తోంది. సరసమైన ధరలకి అవసర వస్తువులు ప్రజలకి లభ్యం చేసేటందుకు కూడా కృషి చేస్తున్నది. అయితే, అక్రమ నిల్వదారులు సంఖ్యలో చాలా పెద్ద రైతులు, తమ ఉత్పత్తులను విపణికి తేవటానికి దోహదం చేయగల పరిస్థితిని తీసుకునివచ్చుటలో ప్రభుత్వానికి తోడ్పడటంలో ప్రజలకి కూడా బాధ్యత ఉన్నదని ఆమె అన్నారు.

అక్రమ నిల్వలు అరికట్టుటకు ప్రభుత్వం కొన్ని చర్యలు గైకొన్నది. అయితే ప్రజలు ప్రభుత్వానికి యీ విషయంలో పూర్తి సహకారం ఇస్తేనే, యీ ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి, అని ప్రధాని స్పష్టం చేశారు.

అవినీతి చేయడం కాంగ్రెసులోనే ఉన్నట్లు యితర పార్టీలలో లేనట్లు, ఒక సార్వత్రికమైన అభిప్రాయము పరివ్యాప్తమై ఉంది అని ప్రధాని పేర్కొని, మంత్రులపై చేయబడిన ఆరోపణలలో కొంతవరకు నిజం ఉండవచ్చునని, అట్టి ఆరోపణలపై సాధారణంగా దర్యాప్తు జరుపబడి, నిజం అని తేలినచో, బాధ్యులైనవారిని శిక్షించటం జరుగుతున్నది. కాని, మంత్రులపై చేయబడే ఆరోపణలు గుజరాత్‌లో జరిగినట్లుగా నిరాధారం అయినవని, మామూలుగా బురజల్లు అవుతున్నది. ఆరోపణలు చేసినవారు, తమ ఆరోపణలకు ఆధారాలు చూపలేకపోతున్నారు అన్నారు ప్రధానమంత్రి.

ఈ సందర్భంలో ప్రధానమంత్రి వివిధ రాజకీయ పార్టీల ఎన్నికల వ్యయాలపై ప్రస్తావించి, ఎన్నికలలో హెచ్చుగా వ్యయం చేస్తున్నది కాంగ్రెసు పార్టీ ఒక్కటే కాదనీ, యితర రాజకీయ పార్టీలు కూడా అదే విధంగా ఖర్చుపెడుతున్నదనీ, శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొన్నారు.

ఎరువులమితవ్యయానికి పెక్కు చర్యలు: కేంద్రం పరిశీలన

మద్రాసు, జూన్ 17: ఎరువుల కొరత దృష్ట్యా ఎరువుల మిత వ్యయాన్ని సాధించడానికి ఉద్దేశించిన పెక్కు చర్యల గురించి కేంద్రప్రభుత్వము పరిశీలిస్తోందని కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నిన్న ప్రకటించారు.

ఇక్కడ రాజభవన్‌లో 'రైతు వేదిక' సభ్యుల సమావేశంలో శ్రీ అహ్మద్ ప్రసంగిస్తూ ఈ ఏడాది 39 లక్షల టన్నుల ఎరువులు అవసరమని అంచనా వేశామని, అయితే 32 లక్షల టన్నులు ఎరువులు మాత్రమే మనకు లభ్యం కాగలవని అన్నారు. 7 లక్షల టన్నుల లేదాను ఎరువుల మిత వ్యయం ద్వారా భర్తీ చేయవలసి ఉన్నదని ఆయన చెప్పారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ఎరువుల మిత వ్యయం గురించి సూచనలు చేసినదని, వీటిని రాష్ట్ర ప్రభుత్వాల పరిశీలనకు నివేదించడం జరిగిందని ఆయన వివరించారు.

తమిళనాడులో ధాన్య సేకరణ ధరలను స్థిరపరిచే విషయం గురించి వ్యవసాయోత్పత్తి ధరల సంఘం నివేదిక వచ్చిన తరువాత కేంద్రం పరిశీలించవచ్చునని శ్రీ అహ్మద్ పునరుద్ఘాటించారు. చక్కెర విషయములో రెండు రకాల ధరల విధానాన్ని ఆయన సమర్థిస్తూ దీనివల్ల చెరకు రైతులు ఎక్కువ ధరను పొందగలరని అదే సమయంలో వినియోగదారులకు సరసమయిన ధరలకు చక్కెర లభించగలదని చెప్పారు.

తమిళనాడు విద్యా సంస్థల్లో తెలుగు: శ్రీ మండలి హామీ

మద్రాసు, జూన్ 17: ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావును మద్రాసు సోషల్‌కల్చరల్ క్లబ్‌వారు నిన్న సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ కృష్ణారావు మాట్లాడుతూ తెలుగుభాషాభివృద్ధికి, తెలుగువారి సాంస్కృతిక వికాసానికి నగరంలోని తెలుగు ప్రజలుచేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. తెలుగు భాషాబోధనకు సౌకర్యాలను కల్పించడంలో తాయశక్తులా సహాయపడగలమన్నారు. అన్ని స్థాయిలలో విద్యా సంస్థలలో తెలుగుభాషా వినియోగాన్ని కొనసాగించే సమస్య గురించి తమిళనాడు ప్రభుత్వంలో మాట్లాడగలమని ఆయన వాగ్దానం చేశారు.

భద్రాచలం జగదల్‌పూర్ బస్సు సర్వీసు

భద్రాచలం, జూన్ 17: భద్రాచలం, జగదల్‌పూర్‌ల మధ్య, భద్రాచలం, దిగువ నీలేరు మధ్య బస్సులను నడిపే సంగతి గురించి రోడ్డు రవాణా సంస్థ త్వరలోనే పరిశీలించగలదని రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ పి.వి. రత్నం నిన్నిక్కడ విలేఖరులకు తెలియజేశారు.

భద్రాచలంలో బస్సుస్టాండు నిర్మాణం కూడా జరుగగలదని ఆయన చెప్పారు.

—:o:—

అచ్యుతమీనన్ మాస్కో రాక

మాస్కో, జూన్ 17: కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ వెంటలోజల పాటు విశ్రాంతి తీసుకోనే నిమిత్తం నిన్న ఇక్కడకు వచ్చారు. భారత రాయబారి డాక్టర్ కె. ఎస్. చెల్వాంకర్, సోవియెట్ అధికారులు ఆయనకు స్వాగతమిచ్చారు.

ఇజ్రేల్ భద్రతకు నిక్సన్ హామీ

జెరూసలెం, జూన్ 17: అరబ్ నాయకులతో తన చర్చలు, వారితో మైత్రి ఈ వారంలో ఈజిప్టుకు అణుసాంకేతిక పరిజ్ఞానంలో సహాయానికి తాను చేసిన హామీలకు ఇజ్రేల్ భద్రత విషయంలో అమెరికా బద్ధత ఎంతమాత్రం లగ్గబోదని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ఇజ్రేల్ నాయకులకు హామీ ఇచ్చారు.

శ్రీ నిక్సన్ టెల్ అవీవ్‌సమీపంలోని జెన్ గురియన్ విమానాశ్రయంలో దిగగానే ఇజ్రేల్ నాయకులతో మాట్లాడుతూ గతంలోవలెనే ఇప్పుడు కూడా ఇజ్రేల్‌కు అండగా వున్నందుకు అమెరికా గర్విస్తున్నదన్నారు.

తర్వాత శ్రీ నిక్సన్ జెరూసలెం బయలుదేరి వెళ్లేముందు మరికొన్ని హామీలతో ఇజ్రేల్ విదేశాంగ మంత్రి ఇగాల్ అల్లాన్‌తో చర్చలకు అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్‌ను పంపారు.

అణుసాంకేతిక సహాయం కేవలం శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగింపబడుతుందని, సైనిక ప్రయోజనాలకు మళ్లింపబడదని హామీఇస్తూ అంతర్జాతీయ, అమెరికన్ భద్రతలతో ఈ సహాయం ఈజిప్టుకు అందజేయబడగలదని శ్రీ అల్లాన్‌కు డాక్టర్ కిసింగర్ హామీ ఇచ్చారని వైట్‌హవుస్ పత్రికా సంబంధాలశాఖ కార్యదర్శి రోనాల్డ్ జిగ్లర్ చెప్పారు.

ఈ అణుసాంకేతిక సహాయం ఈజిప్టు ఆర్థిక వ్యవస్థను పెంపొందించి పశ్చిమాసియాలో శాంతికి దోహదం చేయగలదని శ్రీ కిసింగర్ శ్రీ అల్లాన్‌కు స్పష్టం చేశారని జిగ్లర్ తెలిపారు.

అయితే ఉత్తర అమెరికాలో 10 రోజుల పర్యటన ముగించుకొని వచ్చిన ఇజ్రేల్ మాజీ రక్షణ మంత్రి డయాన్ ఒప్పందం పట్ల కొంత ఆందోళన వ్యక్తం చేశారు.

పశ్చిమాసియాకు అమెరికా అధ్యక్షుడు నిక్సన్ శాంతి యాత్రవల్ల ఏఅరబ్‌దేశమైనా ఆయుధాస్త్రాలు సంపాదించడానికి వీలు ఏర్పడిన పక్షంలో అది చరిత్రాత్మకమైన పెద్ద తప్పు కాగలదని శ్రీ డయాన్ అన్నారు.

టెల్‌అవీవ్‌నుంచి జెరూసలెం వచ్చిన వెంటనే ప్రధాని రబిన్‌తో చర్చలు జరిపిన శ్రీ నిక్సన్ పశ్చిమాసియాలో పరలోక యుద్ధ ప్రమాదాన్ని నివారించడం ఇజ్రేల్ అరబ్ దేశాలకు ఉభయత్రా శ్రేయస్కరమని అన్నారు. తాను సందర్శించిన దేశాలు శాంతియుత మార్గాల ద్వారా ఇజ్రేల్‌తో వివాదాలు పరిష్కరించుకోవాలన్న వాంఛను సూచించినవని తాము లక్ష్యం సాధింపబడగలదని తాము విశ్వసిస్తున్నామని శ్రీ నిక్సన్ అన్నారు.

—:o:—

పాండిచ్చేరిలో విశ్వవిద్యాలయం

మద్రాసు, జూన్ 17: పాండిచ్చేరిలో కేంద్ర విశ్వవిద్యాలయ స్థాపనను గురించి పరిశీలించే నిమిత్తం నిపుణుల సంఘం నివేదిక నెలరోజులలో రాగలదని డాక్టర్ జార్జి జాకబ్ ఆ సంఘం అధ్యక్షుడు, విశ్వవిద్యాలయవిరాళాల సంఘం అధ్యక్షుడు నేడిచ్చట చెప్పారు. దేశంలో ఎనిమిదవ విశ్వవిద్యాలయంగా 1975—76 విద్యాసంవత్సరంలో పాండిచ్చేరి విశ్వవిద్యాలయం ఏర్పడగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కోటసమితిలో 8 గ్రామాలకు విద్యుత్ సరఫరా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17: నెల్లూరు జిల్లా కోటపంచాయితీసమితిలోని 8 గ్రామాల విద్యుదీకరణకు న్యూఢిల్లీలోని గ్రామీణ విద్యుదీకరణ సంస్థ రాష్ట్ర విద్యుత్మండలికి, రు. 7.68 లక్షలు మంజూరు చేసిందని శాసన సభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి ఈ నేడు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

తింతవరం, అన్నంధాక, తిక్కవరం అంకుపాతూరు, ఉడతానారిపాలెం, బల్లవోలు, ఏ రూరుమోమిడి గ్రామాలకు ఈ పథకం వల్ల విద్యుత్ సౌకర్యం లభిస్తుంది.

ఆర్. ఎమ్. పి. పరీక్షలు: ఆరోగ్యమంత్రికి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17: ఆర్.ఎం.పి. పరీక్షల తేదీలు ప్రకటించ వద్దని ఆరోగ్య శాఖామంత్రి శ్రీ కె. రాజమల్లుకి, ఆయుర్వేదిక్, యునానీ వైద్య కళాశాల విద్యార్థి కార్యాచరణ సంఘం విజ్ఞప్తి చేసింది. ఆర్. ఎం. పి. పరీక్షలకి కట్టిన పరీక్ష రుసుము తిరిగి యిప్పించాలని కూడా వారు కోరారు.

ప్రతినిధి వర్గానికి శ్రీ ఏ. జ్ఞానేశ్వర్, శ్రీ ఆఫీసర్, శ్రీ పి. ఉమామహేశ్వరరావు, శ్రీ వై. మధుసూదనరావు తదితరవిద్యార్థులు వున్నారు.

డాకా నగర విశిష్టత: శ్రీ గిరి ప్రశంస

ఢాకా, జూన్ 17: గొప్ప, ప్రాచీన నగరం అయిన ఢాకా సాంస్కృతిక, చారిత్రిక, రాజకీయ అవస్థితాన్ని పరిరక్షించుకొంటూ ఉన్నందుకు ఢాకా పురపాలక అధికార వ్యవస్థను, భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న ఘనంగా శ్లాఘించారు.

"బంగ భవన్" లోని దర్బార్ హాల్లో తమ గౌరవార్థం జరిగిన పౌర సన్మానానికి శ్రీ గిరి సమాధానం ఇస్తూ, ఇదివరలో ఢాకా నగరం మానవుని నాగరికతైన కళలకు నూరాళ్లుసేరుగా ఉండేదనీ, ఇప్పుడు, స్వాతంత్ర్య సమరానికి చిహ్నంగా విలసిల్లుతున్నదనీ, ఒక జాతి అవిర్భావానికి యీ నగరం పుట్టినిల్లయిందనీ, ఉద్ఘాటించారు. చిట్టగాంగ్ ఆయుధాగారంపై దాడిని పురస్కరించుకుని కీర్తిపొందిన సూర్యసేన్ వంటి గొప్ప వీరులు రగిలించిన విప్లవ చైతన్యాన్ని ఢాకా నగరం ప్రజ్వరిల్లజేసిన విషయం శ్రీ గిరి తమ ప్రసంగంలో జ్ఞప్తికి తెచ్చారు.

ఈ పౌర సన్మానానికి హాజరైన ప్రముఖులలో, బంగ్లాదేశ్ అధ్యక్షులు శ్రీ ముహమ్మదుల్లా, ప్రధానమంత్రి షేక్ ముజీబ్, పార్లమెంటు సభ్యులూ, రాజకీయ నాయకులూ, మంత్రులూ ఉన్నారు.

షేక్ ముజిబ్‌తో సంభాషణలు

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, బంగ్లాదేశ్ ప్రధాని శ్రీ ముజిబుర్ రహమాన్‌తో ఇష్టాగోష్ఠిగా నిన్న సంభాషణలు జరిపారు. షేక్ ముజిబ్ భారత రాష్ట్రపతి గౌరవార్థం మధ్యాహ్నం విందు చేశారు.

ఆ తర్వాత బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ మహమ్మదుల్లా, శ్రీ గిరిని వెళ్లి కలుసుకొన్నారు.

నేటి ఉదయం శ్రీ గిరి చిటగాంగ్ వెడతారు. కప్తాయి సరస్సును కూడా సందర్శిస్తారు.

మహబూబ్‌నగర్ తాలూకా గీతపనివారి ఇక్కట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 17: మహబూబ్ నగర్ తాలూకా గీతపనివారి సంఘం ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావును కలుసుకున్నారు. భటస్వాము దౌర్జన్యం జరుపుతున్నారని వారిదవున్యాన్ని ఆరికట్టడానికి గట్టిచర్య తీసుకోవాలని కోరారు.

ప్రతినిధివర్గంలో 53మంది ఉన్నారు. భూస్వాముల దురాగతాలను వివరించారు.

రక్షణ యిస్తామని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారని సంఘ అధ్యక్షుడు శ్రీ జి. అయిలయ్య తెలియజేస్తున్నారు.

ఆరోగ్యమంత్రి శ్రీ కె రాజమల్లు, విద్యుత్ మంత్రి శ్రీ జి రాజారామ్‌లు కూడా కలుసుకున్నారు. గీతపనివారిని బలపరుస్తామని వారు చెప్పినట్లు తెలుస్తున్నది.

కర్నూలులో పొడిపద్ధతి సిమెంటు కర్మాగారం

కర్నూలు, జూన్ 17: కర్నూలుజిల్లాలోని సిమెంటునగర్‌లో జూన్ 30వ తేదిన పొడిపద్ధతి సిమెంటు కర్మాగారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేస్తారు. పొడిపద్ధతి సిమెంటు కర్మాగారం ఏర్పాటు కావటం దేశంలో యిదే మొదటి సారి.

3 కోట్ల రూపాయల ఖర్చుతో తడి పద్ధతి సిమెంటు కర్మాగారాన్ని పొడి పద్ధతి కర్మాగారంగా మారుస్తున్నారు. రోజుకు పొడి పద్ధతి కర్మాగారంలో సుమారు 300 టన్నుల సిమెంటు ఉత్పత్తి అవుతుంది. కార్మికవాడకు రాయలసీమ అభివృద్ధిమండలి అధ్యక్షుడు శ్రీ నారాయణస్వ ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు ఉచిత పాఠశాలకు ప్రారంభోత్సవం చేస్తారు. (స్వ.వి.)

దేవతా విగ్రహాల దొంగిలింపు

తిరునల్వేలి, జూన్ 17: తంబరపరణి నది గట్టున వన్నార్‌పేటలోవున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలోని, పంచలోహాలతో చేసిన ఆరు విగ్రహాలు దొంగిలించబడినట్టు పోలీసులు చెప్పారు. వీనికిమ్మత్తు లక్ష రూపాయలుగా అంచనావేశారు.

ఎ. టి. ఎస్. మందు పడుదల

హైదరాబాద్, జూలై 17: హైదరాబాద్‌లోని బైలాజికల్ ఇనాక్యులమ్ ఇండియా వారు తయారు చేసిన ఎ. టి. ఎస్. బాచి నెం. జె. 3010—6 మందు మనాస్—టాక్సిల్' అని, నిర్ణీతమైన ప్రమాణంలో వున్నదని ధృవపడినందున, దాని నిమిత్తం ఉత్పత్తి చేసినట్టు ఆంధ్రప్రదేశ్ (డ్రగ్స్) కంట్రోలర్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. రోగులకు అత్యవసరమైన ఈ మందు తయారిని కొనసాగించవలసిందని కలుగా కంపెనీవారిని కోరడం జరిగింది.

ఈ బ్యాచి మందును, పరిశీలించేలోగా అమ్మకుండా స్తంభింపజేస్తూ గతంలో డ్రగ్స్ కంట్రోలర్ ఉత్తర్వు వెలువడింది.

కమ్యూనిస్టుపార్టి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 17: సమ్మెలో పాల్గొన్న రైల్వే సిబ్బందిపై అన్ని రకాల కేసులను ఉపసంహరించాలని బర్తరఫ్ అయిన రైల్వేవారిని తిరిగి ఉద్యోగాలలోకి చేర్చుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టి కార్యవర్గం రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి, రైల్వేమంత్రికి టెలిగ్రాములు పంపింది. సమస్యపరిష్కారానికి దోహదపడుతుందని కార్యవర్గం [illegible]

కుటుంబనియంత్రణ విజయానికి పురుషులవల్ల అవరోధం!

న్యూయార్క్, జూన్ 17: భారత్‌లో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు విజయవంతం కావడానికి పురుషులు పెద్ద అవరోధంగా వున్నారని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అభిప్రాయ పడుతున్నారు.

అమెరికన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఎ. బి. సి.) కి ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీమతి గాంధి పైవిధంగా చెప్పారు.

భారత్‌లో కుటుంబ నియంత్రణ పథకాలు ముందుకు సాగకపోవడానికి నిరక్షరాస్యత కారణమా అని ఆ ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి అడిగారు.

"లేదు లేదు పురుషులే అవరోధంగా వున్నారు"అని శ్రీమతి గాంధి అన్నారు.

"పురుషులా"అని ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి ఆశ్చర్యపోతూ అడిగారు. "అవును పురుషులే"అని శ్రీమతి గాంధి నొక్కిచెప్పారు. ప్రాచీనకాలంలో పెద్ద కుటుంబాలకు ప్రాముఖ్యం యిచ్చే వారని, గంపెడు కొడుకులలో ముఖంగా వర్థిల్లాలిఅని ఆనాటి స్త్రీని దీవించే వారని, ఇదే అప్పటి స్త్రీకి లభించే ఉత్తమమయిన దీవెన అని ఆమె అన్నారు. విద్యా పారిశ్రామికరంగాలలో పురోగతి చెందడంతో మన దృక్పథం కూడా పరిణతి చెందుతోందని ఆమె చెప్పారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పతనానికి ఉద్యమం: మొరార్జీ విజ్ఞప్తి

కలకత్తా, జూన్ 17: కేంద్రంలోను రాష్ట్రాలలోను వున్న ప్రభుత్వాలు కొనసాగినట్లయితే వాటివిధానాలవల్ల దేశం నాశనం కాకతప్పదనీ, అందుచేత ఆ ప్రభుత్వాలను తొలగించడానికి ఉద్యమాన్ని ప్రారంభించాలని సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మొరార్జీదేశాయ్ ఎన్న ఇక్కడ దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎ. ఐ. సి. సి. (సంస్థ) రెండు రోజుల సమావేశం ముగిసిన సందర్భంగా జరిగిన బహిరంగ సభలో శ్రీ దేశాయ్ ప్రసంగించారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి గుజరాత్, బీహార్ విద్యార్థులు యువకులు ప్రశంసనీయమైన ఉద్యమాన్ని నిర్వహించారనీ, ఈ ఉద్యమం మిగతా రాష్ట్రాలకు కూడా వ్యాపించగలదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు. ప్రజలు బ్రిటిష్ ప్రభుత్వాన్ని తొలగించగలిగినట్లుగా ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసి, ఫాసిజానికి మార్గాన్ని సుగమంచేస్తున్న ప్రభుత్వాన్ని కూడా తొలగించగలరని ఆయన చెప్పారు. మహాత్మాగాంధి అశించిన ప్రజాస్వామ్యంలో వ్యక్తిపూజకు ఎక్కడా తావులేదని ఆయన చెప్పారు.

టెల్ అవీవ్‌కు నిక్సన్ రాక

టెల్‌అవీవ్, జూన్ 17: అమెరికా అధ్యక్షుడు నిక్సన్ డమాస్కస్‌నుంచి నిన్నటికక్కడకు వచ్చారు.

శ్రీ నిక్సన్ ప్రయాణం చేస్తున్న ప్రత్యేక విమానం భారతీయ కాలమానం ప్రకారం నిన్న సాయంకాలం 6.08 గంటలకు బెంగూరియన్ అంతర్జాతీయ విమానాశ్రయముతో దిగింది. విమానాశ్రయంలో చాలా పెద్ద ఎత్తున భద్రతా ఏర్పాట్లు జరిగాయి. ఇజ్రేలీ ప్రభుత్వము ఇంత గట్టి భద్రతా ఏర్పాట్లను ఇంతకుముందెన్నడూ చేయలేదు. శ్రీ నిక్సన్ ఇక్కడ 25 గంటలపాటు ఉంటారు. ఇజ్రేలీ అధ్యక్షుడు శ్రీ కట్జీర్ శ్రీ నిక్సన్‌కు స్వాగతం పలుకుతూ తమకు మద్దతు పడడానికి అమెరికా నిరంతరముసంసిద్ధంగా ఉంటున్నందుకుతమకృతజ్ఞతతెలిపారు.

కేరళకు యు.పి. నుంచి 3వేల టన్నుల బియ్యం

అల్వాయి, జూన్ 17: కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ స్వయంగా చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని కేరళకు 3000 టన్నుల బియ్యాన్ని సరఫరా చేయడానికి యు. పి. ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ అంగీకరించినట్లు నిన్నటికక్కడ తెలియ వచ్చింది.

అటుమొన్న జరిగిన అగ్నిప్రమాదంలో 300 ఇండ్లు దగ్ధమయినాయి. వేయికుటుంబాలవారు నిరాశ్రయులయినారు.

అగ్నిబాధితులకు వెంటనే సహాయం అందచేయవలసిందిగా కాసర సభ్యుడు శ్రీ ఎ. శ్రీరాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. (స్వ. వి.)

ఒకే భారత నౌకలో రు. 11 కోట్లు కిమ్మతు చేసే సరుకు రవాణా

కొచ్చిన్, జూన్ 17: కొచ్చిన్‌నుంచి ఒకే రేవుకు ఒకే నౌకలో హెచ్చుమొత్తం సరుకు రవాణా జరిగింది. రష్యాలోని ఒడెస్సా రేవుకు భారత వాణిజ్య నౌకలో 7300 టన్నుల సరుకు—కాఫీ, తేయాకు, సుగంధ ద్రవ్యాలు, చేడి కర్రు— విస్తరు ఇక్కడనుంచి బయలుదేరి వెళ్లింది. ఈ సరుకు కిమ్మతు రు. 11 కోట్లుగా అంచనా వేశారు.

ఈ నౌక పేరు ఇండియన్ రిలయన్స్ దీనిలో సరుకు ఎత్తడం పూర్తి అయిన సందర్భంలో కొచ్చిన్ రేవు ట్రస్టు చైర్మన్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ ఆధ్యక్షతను నిన్న ఉత్సవం జరిగింది. ఈ నౌక గుడ్‌హోప్ అగ్రంవుద్వీపల్ల సముద్రంలో వున్న ఒడెస్సా రేవు చేరడానికి 47 రోజులు పడుతుంది.

15000 తూర్పు ప్రాంత ప్రభుత్వ ఇంజనీర్ల ఆందోళన

భువనేశ్వర్, జూన్ 17: అస్సాం, బీహార్, ఒరిస్సా, త్రిపుర, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలుగల తూర్పు ప్రాంతంలోని 15000 మంది ప్రభుత్వ ఇంజనీర్లు తమ కోర్కెల సాధనపై ప్రత్యక్ష చర్యలకు దిగి, అర్ధరాత్రి నాటికి మూకుమ్మడిగా రాజీనామాలు సమర్పించ తూర్పు ప్రాంత ప్రభుత్వ ఇంజనీర్ల సంఘంఉపాధ్యక్షుడు శ్రీ బి.డి.సింగ్ తెలియజేశారు.

ఆంధ్ర పచిత వారపత్రిక చదవండి!

ప్రకటన

V.B.C. డిపాజిట్ స్కీమ్‌వారి జూన్‌నెల ఫలితాలు. 1586, 0783, 0321, 0895, 0329.
ఇట్లు : విజయవాడ బాటలింగ్ సెంటర్.

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి వివరములకు: — ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, సెకండ్ ఫ్లోర్, 3/186, మౌంట్‌రోడ్, మద్రాసు—600002.

పుస్తకములు

శ్రీ రాఘవేంద్ర నూతన మూల్యాంక పద్ధతి సిలబస్ ఛార్టులు
(Year Plan & monthwar Plan)
1 వ. త 2.00, 2 వ. 2.00, 3వ 2.00
4 వ. 2.00, 5 వ. 3.00, 6.వ. 3.00
7 వ. 3.00
3, 4, 5, 6, 7 తరగతుల గైడ్స్
1 వ త. శ్రీ రాఘవేంద్రవాచకము 0.85,
2 వ త. శ్రీ రాఘవేంద్ర వాచకము 1.00
శ్రీ రాఘవేంద్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ 1

కావలెను

క్రొత్త నటులకు మంచి అవకాశము
అంతా క్రొత్త వారితో భయంకరమైన అడవుల్లో పూర్తి ఆవుట్‌డోర్‌లో నిర్మాణములో వున్న త్రిల్లింగ్ తెలుగు చిత్రములో ఇంకా కొన్ని ముఖ్య పాత్రలు నటింపబడుట కొత్త నటులు కావలెను. 22—28 మధ్య వయస్సుగల అభ్యర్థులకు ఈ చిత్రములో నటింపబడుటకు అవకాశం ఇవ్వబడును. పైన అన్నతులు గలవారు ఈనెల 25 తేదీలోగా 40 పైసల స్టాంపులను జతచేసి తమ పోటోలను పంపవలెను. ఇంటర్వ్యూకు పిలిపించు వరకు మమ్మల్ని ఎవరూ కలుసుకొనకూడదు. అభ్యర్థులు ఇదివరకు ఏ చిత్రంలో కూడా నటించి ఉ

వెల్డే సమర్పించు
అద్భుతమైన కానుక

ప్రత్యేక ధర!

రాలీ ఫాను
ఎలిగెంట్
రూ. 330/- పన్నులతోసహా

త్వరపడండి
ఈ బహుమతి
సరకు నిలువయుండు
పథకు మాత్రమే

ఏకైకయదార్లు:
వెల్డే ఎంటర్‌ప్రైసెస్
141, రాష్ట్రపతి రోడ్
సికందరాబాద్-500003

మీ దగ్గరగల
రాలీ ఫాను డీలరుతో
సంప్రదించండి.

ADWAVE/BE/177.TEL.



వైద్య నిపుణుల రాక!

చర్మవ్యాధులు, ఆస్త్మా, నరముల
బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్. ఎం. పి) (ఇండి) (ఎస్. ఎం. పి) క్రింది కేంద్రములకు ప్రతినెలా వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చలు, మేహమచ్చలు, సవామేహం, ఆస్మా, దగ్గు, రొమ్ముపడిశం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవితసుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకోండి.

సంప్రదించు వేళలు : ఉ. 8 నుండి 12, మ : 2 నుండి 4 వరకు
సంప్రదించుటకు ఫీజు రు. 3—00.

ప్రతి నెల		బస చేసే ప్రదేశము
19&20	హైదరాబాద్	— తాజమహల్ హోటల్, అబిడ్‌రోడ్.
21	రాజమండ్రి	— శాంతినివాస్‌హోటల్, మెయిన్‌రోడ్.
22	తాడేపల్లిగూడెం	— శాంతినివాస్‌హోటల్, రైల్వేస్టేషన్‌ఎదుట
23	విజయవాడ	— మోడరన్‌కేఫ్, సామరంగం చౌక్.
24	గుంటూరు	— ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్.
25	ఒంగోలు	— హోటల్ అభిలాష్, మెయిన్‌రోడ్.
26	నెల్లూరు	— శ్రీ కోమల లాడ్జి, డి. జి. స్ట్రీట్.
27	తిరుపతి	— హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్‌సమీపం.

KARTHIKEYA VAIDYASALAI.
PALANI 624601. (Tamil Nadu)

పిల్లలకు శుభవార్త!

మనుషులు
మట్టిబొమ్మలు

చిత్రం స్త్రీలను, పెద్దలనే గాక
పిల్లలను కూడా ఎంతో ఆకర్షిస్తున్నందున ఈ సందర్భంలో
పిల్లలకు చక్కని పోటీలు నిర్వహించి, మంచి
మంచి బహుమతులు యివ్వాలని నిర్మాతలు
భావించారు.
ఈ పోటీలో 10 సంవత్సరాలు మొదలు 18 సంవత్సరాల
వయసు గల పిల్లలంతా పాల్గొనవచ్చు

గమనిక :
పోటీకి ప్రవేశరుసుం లేదు.
టిక్కెట్టు ముక్కలు జతచేసే
పనిలేదు.

బహుమతులు
గెలుపొందిన ముగ్గురు విజేతలకు :
• 2 రోజులు మద్రాసు ఏవిఎం
స్టూడియోల్లో విహారం!
• హీరో కృష్ణ, శ్రీమతి జమున, రాము,
గోపీలతో ప్రత్యేక ఇంటర్‌వ్యూ, ఫోటోలు.
• చిత్రదర్శక నిర్మాతలతో విందు.
ప్రసంసాపత్రాల బహూకరణ.
30 కన్సోలేషను బహుమతులు.
హీరో కృష్ణ, శ్రీమతి జమునల ఫోటోల
సంతకాలతోసహా
ప్రసంసాపత్రాలు.

ఈ క్రింది ప్రశ్నలకు ఒకే వాక్యంలో సమాధానాలువ్రాయాలి.
1. ఈ చిత్రం మీకు ఎందుకు నచ్చింది ?
2. రాము, గోపీలలో ఎవరు మంచివారు ?
3. సాగర్ (కృష్ణ) మంట టీచర్‌లు వున్నారా ?
4. మీకు బాగా నచ్చిన పాట ఏది ?
5. పిల్లలందరిలో ఎవరు బాగా నటించారు ?
పై ప్రశ్నలకు ఒక తెల్లకాగితంపై సమాధానాలు వ్రాసి క్రింది అడ్రస్‌కు మీ పూర్తి పేరు, అడ్రస్, తండ్రి పేరు, మీరు ఏ స్కూలుల్లో ఏం చదువుతున్నారో వ్రాసిపంపండి.
• మనుషులు మట్టిబొమ్మలు పిల్లల పోటి •
గీతా పిచర్స్,
రామారావు వీధి, గాంధీనగర్ విజయవాడ-3 ఫోన్ : 77408
సమాధాలు అన్నీ జూన్ 30 తేదీ నాటికి చేరాలి.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

కల్తీ నిరోధ శాసనం సమర్థంగా అమలు : రాష్ట్రాలకు కరణ్‌సింగ్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 17 : ఆహార కల్తీ నిరోధ శాసనాన్ని శక్తిమంతంగా అమలు పర్చడానికి తక్షణం చర్యలు ప్రారంభించవలసిందని కేంద్ర ఆరోగ్య కుటుంబ నియంత్రణ శాఖామంత్రి డాక్టర్ కరన్‌సింగ్ రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాయిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వాలకు ఇటీవల లేఖ వ్రాస్తూ లోపాలను తొలగించి శాసనాన్ని కటినతరంచేసేందుకు శాసనాన్ని సవరించే ప్రతిపాదనలు చురుకుగా పరిశీలించబడుతున్నాయని డాక్టర్ కరన్‌సింగ్ తెలిపారు.

ఈ లోగా ప్రస్తుతం వున్న యంత్రాంగాన్ని సమీక్షించి లోపాలను గుర్తించి యంత్రాంగం సమర్థంగా పని చేసేందుకు దానిని పటిష్టం చేయవలసిందని ఆయన కోరారు.

కేవలం శాసనంతో ఆహార కల్తీ జెడదను నిరోధించడం లేదా అంతమొందించడం అసాధ్యమని, స్థానిక సంస్థలు రాష్ట్ర ప్రభుత్వ శాఖల క్రియాశీలక సహకారాన్ని కోరాలని, దానితోబాటు ఆహార కల్తీ నిరోధ ఉద్యమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేట్లు చేయాలని ఆయన అన్నారు.

ప్రజారోగ్యశాఖకు సంబంధించిన ఆహార పరీక్షాశాలల్లో నదుపాయాలను, అదనపు సిబ్బందిని, సరికరాలను సమకూర్చి అయినంతనే పెంచవలసిందని కూడా డాక్టర్ కరన్‌సింగ్ రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా యిచ్చారు.

—:o:—

భీమవరంలో జరిగిన పశ్చిమగోదావరి అల్పసంఖ్యాక, బలహీనవర్గాల, వెనకబడిన తరగతుల సభలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల 13 న ఉన్యశించారు.

అంతర్రాష్ట్ర బస్సు రూట్ల జాతీయీకరణం

వెల్లూరు ఆపామి రిట్ కొట్టివేత

న్యూఢిల్లీ, జూన్ 17 : రాష్ట్రాలమధ్య ప్రభుత్వ బస్సులను నడపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రచురించిన ఒక పథకం ముసాయిదాను సవాలు చేస్తూ నెల్లూరు—మద్రాసు మార్గం ప్రయివేటు బస్సు యజమాని శ్రీ ఆర్. పంచజ్‌సింగ్ వేసిన రిట్ దరఖాస్తును సుప్రీంకోర్టు మొన్న కొట్టివేసింది.

కేంద్ర ప్రభుత్వం అనుమతితోనే అంతర్—రాష్ట్ర బస్సు సర్వీసుల నిర్వహణలో మార్పు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి ఏకపక్షంగా అట్టి హక్కు లేదని శ్రీ సింగ్ వాదించారు. ముసాయిదా పథకాన్ని రోడ్డు రవాణా సంస్థగాని స్వయం నిర్ణయాధికారాలుగల ఏ ఇతర సంస్థగాని రూపొందించలేదని, ఆంధ్రప్రదేశ్ తమిళనాడు ప్రభుత్వాలు 1972 ఆగస్టులో చేసుకున్న ఒప్పందం మేరకు జాతీయీకరణ తలపెట్టబడిందని, కనుక ఇదిచెల్లదని పేర్కొన్నారు.

నెల్లూరు—మద్రాసు సహా పెక్కు బస్సు మార్గాలు ఈ పథకం ప్రకారం జాతీయీకరణ గానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించి వున్నది.

భ కాలో విద్యుత్ ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 17 : భక్రాలో విద్యుత్ ఉత్పత్తి పెరిగింది. మొన్నటి ఉత్పత్తి 10.3 మిలియన్ యూనిట్లు. కాగా, నిన్నటిఉత్పత్తి 10.5 మిలియన్ యూనిట్లుగా ఉంది. రిజర్వాయరు నీటిమట్టం కూడా పెరుగుతూ ఉంది.

న్యూఢిల్లీ, జూన్ 17: కాశ్మీర్ సమస్యపై షేక్ అబ్దుల్లాతో తాను కొనసాగించిన చర్చల వివరాలను విదేశాంగమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ కేంద్రమంత్రివర్గ రాజకీయ వ్యవహారాల ఉపసంఘానికి వివరించారు.

నెల్లూరు ప్రాంత వాసులకు !
ఈ ఇవే ధరల రోజులలో మహాదవకాశం!
లేటెస్ట్ డిజైన్స్ – లేటెస్ట్ వెరైటీ
21-6-74 నుండి ప్రారంభం

ధన్‌రూప్స్
గాఫ్తగ్గింపుధరల అమ్మకం
చీరలు, షర్టింగులు
మరియుసూటింగులు
SAVE 25% AND MORE
నెల్లూరు, టి. వి. యస్.
కళ్యాణసదన్ స్ట్రంక్ రోడ్‌లో
ఫోన్ : 1172

విదేశ పర్యటన

డాక్టర్ N.S.R. శాస్త్రి M.D.,
అమెరికాలో వైద్య విధానాల్లో ఆధునిక విధానాలను పరిశీలించే నిమిత్తం రెండు మాసములు అమెరికాలో ప్రముఖ ఆసుపత్రులను దర్శించుటకు ఈ నెల 19వ తేదిన బయలుదేరుచున్నారు.
డాక్టరు శాస్త్రిగారి శ్రేయోభిలాషులు వారికి ఘనమైన వీడ్కోలు నిచ్చారు.

ప్రఖ్యాతి చెందిన "బాబీ"
శ్రేష్టమైన సి.&పి. సమూనా
ప్రింటింగు, కటింగు, వైర్ స్టిచింగ్ యంత్రములు సంసిద్ధంగా వున్న స్టాకుమండి డెలివరీ చేయుటకు తయారుగా అభించగలవు.



వివరాలకు ఉత్పత్తిదారులతో సంప్రదించండి:
FECO Industries,
Outside Ram Bagh,
Opp. Bus Stand, Amritsar,
(ఏజెంట్లు కావలెను)

ఎన్. సి. సి. గీతం : రు 15 వేలు బహుమతి

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాదు, జూన్ 17 : ఎన్.సి.సి. ఆశయాలను ప్రతిబింబించే గీతం వ్రాసే కేడట్‌గాని, ఉద్యోగికిగాని (పూర్వం వారయినా, ప్రస్తుతం వారయినా) రు 15వేలు నగదు బహుమతిని ఆంధ్రప్రదేశ్ ఎన్.సి.సి. డైరెక్టరేట్ ప్రకటించింది. ఈ గీతం హిందీలో గాని, ఇంగ్లీషులోగాని ఉండవచ్చు. సామూహిక గానానికి, హార్ప్‌పిస్ట్‌కు కూడా ఇది అనువుగా ఉండాలి. ఈ గీతంలో నాలుగు, లేదా ఆరు అనువల్లపులు ఉండాలి.

1963లో ఎన్.సి.సి. గీతంగా 'కదం మిలాకేచల్'ను తీసుకున్నారు. అయితే ఇప్పుడు దీనికి కాలదోషం పట్టిందనీ, ఇదియువకులను ఆకర్షించడంలేదనీ భావించారు.

—:o:—

బెర్లిన్, జూన్ 17 : భారత్ లోక్‌సభ సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ బెల్‌గ్రేడ్‌నుంచి భక్కడికి జి. డి. ఆర్. పార్లమెంటు ఆహ్వానం మీద వచ్చారు.

'73 లో ప్రపంచ మార్కెట్‌లో ఎగుమతి దిగుమతుల ధోరణి

ఐక్యరాజ్యసమితి, జూన్ 17 : ప్రపంచ ఎగుమతులు కిందటి ఏడాది 570 వేల మిలియన్ డాలర్ల విలువకంటే హెచ్చు విలువకు పెరిగాయి. అంతకి ముందు ఏడాది జరిగిన ఎగుమతుల కంటే యిది 37 శాతం హెచ్చు అని సమితి నివేదిక ఒకటి తెలియజేసింది.

సంవన్న దేశాల మార్కెట్ల నుంచి ఎగుమతి 10 వేల మిలియన్ డాలర్ల మేరకి జరిగినది వర్ధమాన దేశాలనుంచి 108 వేల మిలియన్ డాలర్ల మేరకి ఎగుమతులు జరిగాయి.

దిగుమతుల విషయంలో సంపన్న దేశాలు అంతకిముందు సంవత్సరం కంటే 37 శాతం ఎక్కువగా దిగుమతులు చేసుకొనటం జరిగింది. అన్నిటికంటే తక్కువగా దిగుమతులు చేసుకున్నది వర్ధమాన దేశాలు, అయినా అవి కూడా అంతకి ముందు ఏడాది కంటే దాదాపు మూడురెట్లు ఎక్కువగా 32 శాతం హెచ్చుగా దిగుమతులు చేసుకొన్నవి.

—:o:—

ప్రభుత్వ మితవాద ధోరణులపై సి. పి. ఐ. ఉద్యమం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17 : వామపక్ష ప్రజాస్వామ్య శక్తులను సమీకరించి ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేయడం ద్వారా ఆర్థికరంగంలో ప్రభుత్వ మితవాద దోరణులను మార్చడానికి కమ్యూనిస్టుపార్టీ కృషి చేయగలదని సి. పి. ఐ. జాతీయసంస్థల కార్యదర్శి శ్రీ ఎస్. రాజశేఖరరెడ్డి చెప్పారు.

నటీవల జరిగిన పార్టీ రాష్ట్ర మండలి సమావేశంలో శ్రీ రెడ్డి మాట్లాడుతూ, గుత్త సంస్థలకు కేంద్రం అనేక రాయితీలు ఇచ్చిందనీ, ప్రభుత్వం ఇదివరలో ప్రకటించిన విధానాలకు ఇది విరుద్ధమనీ అన్నారు. మిత్రవాద, అభివృద్ధి నిరోధకులకు రాయితీలు ఇవ్వడంవల్ల దేశంలో మితవాద శక్తులు బలపడడమేకాక, ప్రజాస్వామ్య శక్తులు బలహీనపడగలవన్నారు.

—:o:—

రాజస్థాన్‌లో సి.పి.ఐ. ఆందోళన కార్యక్రమం

జైపూరు, జూన్ 17 : రాజస్థాన్‌లో ధరల పెరుగుదలకు ఆహార క్షీణస్థితికి నిరసనగా మూడు దశలలో ఆందోళన జరుపాలని రాష్ట్ర మితవాద కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం నిర్ణయించింది. జూలై 3 నుండి ప్రారంభమయ్యే యీ ఆందోళన మొదటి దశలో బహిరంగ సభలు, రెండవదశలో జిల్లా ప్రధాన కార్యాలయాలలో ధర్నాలు, మూడవ దశలో ఆవశ్యకవర నిల్వలను బయటకు లాగటం జరుగుతుందని పార్టీ కార్యదర్శి విలేకరులకు తెలిపారు.

—o—

పేదలకు బంజరు పట్టాల బహూకరణ

మాచర్ల, జూన్ 17 : మొన్న 14 వ తేదీన ఇక్కడ జరిగిన సభలో గుంటూరు జిల్లాకలెక్టరు శ్రీ చంద్రయ్య కుంభంపాడు, గోలిడ శ్యాముల, గుండ్లపాడు బొదిలేదు, మాచర్ల ముప్పరు గ్రామాలలోని పేదలకు ఇండ్లులేని వారికి ఇండ్ల స్థలాలకు, భూములులేని వారికి బంజరు భూములకు పట్టాలు బహూకరించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన సమితి అధ్యక్షుడు శ్రీ చల్లపాటి కోటయ్య పేదలకు నాకవిపోలు నెలకొల్పాలని కలెక్టరుకు విన్నవించగా కలెక్టరు సుముఖత వెల్లడించారు. శ్రీ కె. నాగయ్య పందన సమర్పణ చేశారు.

—:o:—

బీహార్ డాక్టర్ల మూక ఉమ్మడి రాజీనామాలు వాయిదా

పాట్నా, జూన్ 17: బీహారులో డాక్టర్లకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య నిన్న సాయంత్రం కుదిరిన ఒప్పందం ఫలితంగా 2300 మంది ప్రభుత్వ డాక్టర్లు మూక ఉమ్మడిగా సమర్పించిన రాజీనామాలు మరొక 3 నెలపాటు అమలులోకిరావు.

డాక్టర్ల సంఘాలతో రాష్ట్ర ఆరోగ్య మంత్రి జరిపిన చర్చల ఫలితంగా మూడు నెలలవరకు రాజీనామాలపై పత్రిడి తీసుకొనరాదాని డాక్టర్లు నిర్ణయించారు.

—o—

నౌకకు నామకరణం : శ్రీ త్రిపాఠి వైఖరి

న్యూఢిల్లీ, జూన్ 17 : మహాబోధి సంఘం చేసుకున్న విజ్ఞప్తి విషయంలో 'పేరులో ఏమున్నది' అనే షేక్స్పియర్ పోణిలో నౌకా విషయాల మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తున్నది.

షిప్పింగ్ కార్పొరేషను కొత్తగా కొన్న నౌకకు 'గౌతమబుద్ధ' అనే పేరు పెట్టడానికి శాక్య సంఘం అభ్యంతరం తెల్పింది. ఈ పేరు పెడితే బుద్ధుడ్ల మనస్సునొచ్చుకుంటుందని సంఘం చెప్పింది.

నౌకకు 'అశోక్‌సామ్రాట్' అని పేరు పెట్టడానికి శ్రీ త్రిపాఠి నిర్ణయించారు.

—:o:—

జనసంఘం నాయకుడు వి. ఆర్. అస్సార్ మృతి

బొంబాయి, జూన్ 17 : పార్లమెంటు మాజీసభ్యుడు, ప్రముఖ జనసంఘం నాయకుడు శ్రీ వి. ఆర్. అస్సార్ తన 63వ ఏట నిడక్కడ కాలధర్మం చెందారు.

ఈ సంవత్సరం ఎగుమతుల పెరుగుదల

న్యూఢిల్లీ,జూన్ 17 : భారత్ ఎగుమతులు యీ సంవత్సరం (1974—75) 2600 కోట్ల రూపాయల మేరకు వుంటాయని అంచనాగా వాణిజ్యమంత్రి శ్రీ డి. పి. చట్టోపాధ్యాయ చెప్పారు.

వ్యాపార లావాదేవీలో అనుకూలం నస్థితి 1973—74 లో రు. 225 కోట్ల మేరకు వుంది.

1973—74 ఎగుమతులు (తగిన చేసిన సవరణలు సహా) 2411 కోట్ల రూపాయల మేరకు ఉన్నాయి. అంతకుముందు సంవత్సరంకంటే రు. 450 కోట్లు అధికంగా ఉన్నాయి.

1973—74 లో ఎగుమతులు రు. 2636 కోట్లు. దిగుమతులు అంతకు ముందు సంవత్సరంతో పోల్చినప్పుడు 443 శాతం ఎక్కువగా ఉన్నాయి.

పెట్రోలియం ఎరువులు మొదలయిన వాటి ధరలు పెరుగడం ఇందుకు ముఖ్య కారణం.

ఎగుమతులకు పెరుగుదలవల్ల యూనిట్ విలువ ఎక్కువ కావడంవల్ల గత సంవత్సరం ఎగుమతులు చెప్పుకోతగినవిగా ఉన్నాయని శ్రీ చట్టోపాధ్యాయ అన్నారు.

ఆయిల్‌సీడ్, మూలపదార్థాలు ఎగుమతి పెరుగుదలకు ఎక్కువ దోహదం చేశాయి.

గత సంవత్సరం ఏప్రిల్‌నుండి డిసెంబరు నెలకు నాత, తేయాకు ఎగుమతులు తగ్గాయి.

జనవరికు ఎగుమతులు 59 శాతం మేరకు పెరిగాయి.

1973 ఏప్రిల్‌నుండి డిసెంబరువరకు 1972 సంవత్సరంలో భారతం కన్నా 31 శాతం పెరిగాయి.

1972—73 లో మొదటి తొమ్మిది నెలల్లో ఉత్తర అమెరికాకు ఎగుమతులు 15 శాతం మేరకు పెరిగాయి.

యూరప్ దేశాలకు ఎగుమతులు రు. 354 కోట్లు. 3.4 శాతం పెరుగుదల నోదరిస్తోంది.

ఆఫ్రికాకు ఎగుమతులు 9.3 శాతం తగ్గాయి.

ఇనుప్పు, నుదాన్ ప్రత్తి దిగుమతుల కంట్రాక్టులు సంతకాలలో ఆలస్యం ఇందుకు ముఖ్యకారణమని ముఖ్యమంత్రి శ్రీ చట్టోపాధ్యాయ అన్నారు. ఈ విషయాన్ని చర్చలు జరుగుతున్నాయి.

రేయాకు ఎగుమతుల విషయాన్ని శ్రీలంక, క్యూబాలో చర్చలు సాగుతున్నాయి.

నారకు సంబంధించి బాయింటు కమిషన్ సిఫారసులకు భారత్— బంగ్లాదేశ్‌లు అంగీకరించాయని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం దిగుమతికి అంగీకరించిన న్యూస్‌ప్రింటు గత సంవత్సరంకన్నా ఎక్కువ.

అమెరికా బస్సు ప్రమాదం : 15 మంది మృతి

వాషింగ్టన్, జూన్ 17 : అమెరికా పశ్చిమ ప్రాంతంలో ఒక పాఠశాల బస్సు ప్రమాదానికి గురయి 15 మంది పిల్లలు మరణించారు. మరి ఇద్దరు పిల్లలు గాయపడ్డారు.

FREE BOARDING & LODGING
జి. డి. నాయుడు
ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు
కావలి (పోస్టు) నెల్లూరు జిల్లా
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖచే గుర్తింపబడిన ఇండస్ట్రియల్ స్కూలు లివింగ్ సర్టిఫికేట్ కోర్సులో 1974—75 సంవత్సరములు ప్రవేశములు.
నోటిఫికేషన్
1. మోటారు మెకానిజం — 1 సంవత్సరము.
విద్యార్హత : 7 వ తరగతి.
వయస్సు 13సం. నుండి 18 సం.లు. అధిక వయస్సుగలవారి విషయమై డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారి ఉత్తర్వులకు లోబడి ప్రత్యేక పరిస్థితులలో ప్రవేశము లీయబడును. శిక్షణ పూర్తి చేసి ఇండస్ట్రియల్ స్కూలు లివింగ్‌సర్టిఫికేట్ ఎగ్జామినేషన్‌నందు ఉత్తీర్ణులైన వారికి ఆంధ్రప్రదేశ్ ఆర్.టి.సి. లోను, గవర్నమెంటు వర్క్‌షాపులోను, క్వాలిఫైడ్ మెంటు సంస్థలలో మెకానిక్‌గా రిక్రూట్‌మెంటుకు అర్హతలు కలవు. 20 సంవత్సరముల లోపు వయస్సుగల వారికి ఉచితభోజనవసతి సౌకర్యములు ఇవ్వబడును. శిక్షణ పొందేవారిలో 10 శాతం విద్యార్థులకు ఉపకార వేతనాలు నెలకు రు. 15లు ఇవ్వబడును. అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ కావలసిన వారు పై అడ్రసుకు రు. 5 లు ఎం.ఒ. చేసి పొందవచ్చును. దరఖాస్తు లు 30—6—74 తేదీకి మించకుండ పంప కోరడమైనది. N. కృష్ణమూర్తి కరస్పాండెంటు.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
టెండరు నోటీసు

ఈ క్రింది తెలిపిన పనులకు పి. డబ్ల్యు. డి రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి మరియు ప్రఖ్యాత సంస్థలనుండి సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకపుదారునిచే కోరబడుచున్నవి:—

వ నెం.	పని పేరు	సుమారు విలువ	ధరావరు టెండరు ఫారము ఖరీదు	టెండరు ఫారము పూర్తి చేయవలసిన కాలం
1	రామగుండం, గోదావరి ఖని, జి డి కె నం 6 బొకలుబస్‌కు రైల్వేసైడింగ్ వేయుటలో ఫార్మేషను నందు మట్టి పనులు	రు. 5,000	రు. 10.00	రు. 15—00

1. టెండరు ఫారములు 8—7—1974 సా 4 గంటలు వరకు విక్రయించెదరు
2. టెండర్లు 9—7—1974 5 గం వరకు స్వీకరించెదరు.
3. టెండర్లు 13—7—1974 మ. 12 గంటలకు తెరవెదరు.
4. టెండరు ఫారములు, షెడ్యూల్సు అండ్ క్వాంటిటీస్ స్పెసిఫికేషన్ లను అకౌంట్స్ ఆఫీసర్ III ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ హెడ్‌క్వార్టర్ ఆఫీసులోనూ లేక డిప్యూటీ జనరల్ మేనేజరు, ది. ఎస్. సి. కంపెనీ లిమిటెడ్, బెల్లంపల్లి హెడ్‌క్వార్టరాఫీసులోనూ లేక డిప్యూటీ జనరల్ మేనేజర్, ఎస్. సి. కంపెనీ లిమిటెడ్, రామగుండం డివిజన్స్, గోదావరిఖని హెడ్ క్వార్టరాఫీసులోనూ లేక డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆఫీసులోనూ లభ్యమగు రోజులలోనూ ఆఫీసు పనివేళలలో అనగా ఉ. 9 గం. నుండి సా. 4 గంటల వరకు, పై తారీకు వరకు చెల్లించి పొందవచ్చును.
5. ధరావరు డబ్బును అకౌంట్స్ ఆఫీసర్ III, కొత్తగూడెం కాలరీస్ లేక ది డిప్యూటీ జనరల్ మేనేజరు, బెల్లంపల్లి లేక డిప్యూటీ జనరల్ మేనేజర్, రామగుండం డివిజన్స్ గోదావరి ఖని హెడ్ క్వార్టరాఫీసులో కొనియుగాని లేక సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పేరు మీద సక్రమంగా ఎండార్స్ చేయబడిన గవర్నమెంటు సెక్యూరిటీస్ రూపంలోను చెల్లించవలెను. ధరావరు డబ్బు చెల్లించిన రసీదును లేదా సెక్యూరిటీను టెండరుకు లగ్నపరుచుట ఇతరులకు ఆ విషయమును టెండర్లు తెరచిన కమిటీ వారు పై భాగమున స్పష్టంగా పేర్కొనవలెను. ఆ విధంగా లేని టెండర్లు చెల్లుబాటు కావు. టెండరుతో నున్న బిల్లులు తిరస్కరణ క్రింద ఎటువంటి నోటీసుమనే అభ్యర్థనలకు సంబంధించి వారు. బ్యాంకు గ్యారంటీలు అనుమతించబడవు.
6. ఏ కారణము చెప్పకుండా ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లను పూర్తిగా లేక పాక్షికంగా అంగీకరించుటకు లేక నిరాకరించుటకు గల హక్కును క్రింది సంతకపుదారునిచే రిజర్వు చేసుకొనబడినది.
4. టెండరు షెడ్యూలులోపాటు జతపర్చిన రిజిస్ట్రేషను ఫారమును పూర్తిచేసి, టెండరు ఫారములోపాటు సంపి కంట్రాక్టర్లు, ఎస్. సి. కంపెనీ లిమిటెడ్ పేర్ల తమ పేర్లు రిజిస్టరు చేయించుకోవలెను.

జనరల్ మేనేజర్.
కొత్తగూడెం కాలరీస్, తేది. 2—6—1974. } ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్. కొత్తగూడెం కాలరీస్ పోస్టు, ఖమ్మం జిల్లా.

ఎం. బి. బి. యస్. ఎంట్రెన్సు
పరీక్షలకు — అత్యుత్తమ శిక్షణ
మెడికల్ పరీక్షలకు విద్యార్థులను పంపుటలో అనుభవజ్ఞులైన లెక్చరర్లచే ఎంట్రెన్సు పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును. మొదటి బ్యాచి 1—7—74 నుండి ప్రారంభము పరిమితసంఖ్యగుసీట్లు. వివరములకు : ప్రిన్సిపాల్,
శ్రీ శారదా జూనియర్ కాలేజి
త్రిపురసుందరి గుడివద్ద, కాకినాడ-4

స్త్రీలకు శుభవార్త!
మనుషులు
మట్టిబొమ్మలు చిత్రం అందరితోపాటు
స్త్రీలను అమితంగా ఆకర్షించింది!
"ప్రతి తల్లి, ప్రతి స్త్రీ ఈ చిత్రం చూసి తమ పిల్లలను బాపిపారులుగా తీర్చిదిద్దాలి!" అన్నారు ఈ చిత్రం చూసిన నాయకులు, పెద్దలు!
అందువల్ల ఈ చిత్రం చూసిన స్త్రీలకు పోటి నిర్వహించి "చక్కని బహుమతులు" ఇవ్వాలని నిర్మాతలు నిశ్చయించుకున్నారు.
యీ పోటిలో మహిళలు అందరూ పాల్గొనవచ్చు.

విజేతలకు శ్రీమతి జమున చే బహుమతిప్రధానం చేయబడును.
ప్రథమ బహుమతి
బంగారు ఉంగరం
ద్వితీయ బహుమతి
పట్టుచీర
తృతీయ బహుమతి
వెండికుంకుమ భరిణె
కన్సోలేషను:
30 ఆకర్షణీయమైన బహుమతులు.
గమనిక : పోటికి ప్రవేశరుసుం లేదు. టిక్కెట్టు ముక్కలు జతచేసే పనిలేదు.
మీరు ఏం చెయ్యాలి ?
ఈ క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా నాలుగు వాక్యాల్లో సమాధానంవ్రాయండి
1. చిత్రంలో కొత్తదనం ఏమిటి ?
2. హీరో కృష్ణ, శ్రీమతి జమున ఇద్దరిలో ఎవరి త్యాగం గొప్పది ?
3. ఈ చిత్రం విజయానికి కారకులు ఎవరో ? రచయిత, దర్శకుడు, సంగీత దర్శకుడు
4. ఈ చిత్రంలో బాగున్న పాట ఏది ?

పై ప్రశ్నలకు ఒక తెల్లకాగితంపై సమాధానాలువ్రాసి యీ దిగువ అడ్రస్‌కు జూన్ 30 వ తేది లోపల పంపండి.
మనుషులు మట్టిబొమ్మలు స్త్రీల పోటి
గీతా పిచర్స్, ఫోన్ : 77408
రామారావు వీధి, గాంధీనగర్, విజయవాడ-3